నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | జూన్ 01, 2024 | www.navatelangana.com

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ పోలీస్ స్టేషన్లో గత కొంతకాలంగా విధులు నిర్వహించి శుక్రవారం పదవి విరమణ పొందుతున్న శ్రీనివాసరావును బాలానగర్ మండల తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి. రెవెన్యూ ఇన్స్పక్టర్ వెంకట్ రెడ్డి.మాజీ డిఎస్పి సాయి రెడ్డి. బీరప్ప పోలీస్ స్టేషన్లో ఆయన ఘనంగా సన్మానించారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఉద్యోగంలో కొనసాగుతున్న మంచితనాన్ని వెలుగులోకి వస్తుందని అందుకే మంచితనం ఎప్పటికీ తెచ్చుకోవాలని కొని ఆడారు.



అనంతరం ఎస్సై సిబ్బంది ఘనంగా సన్మానించారు.

కుట్టు మిషన్ కేంద్రాన్ని అధికారుల పరిశీలన

నవతెలంగాణ- బాలానగర్



పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న దుస్తులను ఎలా పనులు జరుగుతున్నాయని జిల్లా అధికారి డీఆర్‌ఓ నర్సింలు అన్నారు. మండల అధికారులు శుక్రవారం మండల పరిధిలోని ముత్యాల గ్రామంలో కుట్టు మిషన్ కేంద్రాన్ని పరిశీలించారు. పనిని వేగవంతం చేయాలని డిఆర్‌ఓ నర్సింలు అన్నారు. అనంతరం ఎంపీడీవో శరత్ చంద్ర బాబు మాట్లాడుతూ దుస్తులు నాణ్యతగా ఉండాలని ఎలాంటి అవకతవకలకు పాల్పడ రాదని దుస్తులు పాఠశాల తెరిచేంతవరకు ప్రభుత్వానికి దుస్తులను అందజేసే బాధ్యత మీదేనా ఆయన అన్నారు. ఒక్కొక్క జాతకు 50 రూపాయలు చొప్పున చెల్లిస్తామన్నారు. వారి వెంట మండల మహిళా సమాఖ్య ఏపిఎం నాగరాజు ఉన్నారు.

సామాజిక ఉద్యమంలో కేవీపీఎస్ కీలక పాత్ర

- సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంగం ఏర్పడిన తర్వాత జరిగిన సామాజిక ఉద్యమాలలో కీలకపాత్ర పోషించిందని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే గోపాల్ అన్నారు. కేవీపీఎస్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు గురువారం యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ క్లాసులకు ప్రిన్సిపల్ గా మల్లెల మాణిక్యం రాజు వ్యవహరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవీపీఎస్ 1998లో ఏర్పడి సామాజిక సమస్యలపై నిరంతరం పని చేసి ఎన్నో విజయాలు సాధించిందని తెలిపారు. రాష్ట్రంలో, దేశంలో, నేటికీ సామాజిక అసమానతలు కొనసాగుతున్నాయని తెలిపారు.బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉత్తర భారత దేశంలో దళితులపై దాడులు హత్యలు రోజురోజుకు పెరిగిపోయాయని ఆరోపించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని సమూలంగా మార్పు చేయడానికి బీజేపీ శత విధాల ప్రయత్నం చేస్తుందన్నారు. కావున దళిత యువతీ యువకులు బీజేపీ కుటిల ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. దళితులకు రిజర్వేషన్లను తీసేస్తామని చెప్పకుండా ప్రభుత్వ రంగాలు మొత్తం ప్రైవేటుపరం చేస్తూ రిజర్వేషన్ లేకుండా చేసిందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలు తొలగిస్తుందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య, రాష్ట్ర కమిటీ సభ్యురాలు లక్ష్మీదేవి,టౌన్ అధ్యక్ష కార్యదర్శులు ఏ సత్యం, ఆది విష్ణు, వెంకట్ రాములు, బాలరాజ్ ప్రసాద్,శంకర్,కురుమూర్తి పాల్గొన్నారు

జూన్ 13న కలెక్టరేట్ ముట్టడి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే జూన్ 13న కలెక్టరేట్ల ముట్టడి చేస్తామని సీఐటీయూ నాయకులు హెచ్చరించారు.శుక్రవారం తెలంగాణ హెల్త్ కమ్యూనిటీ వర్కర్స్ ఆశ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డి ఆర్ ఓ రవికుమార్‌కి, డిఎంహెచ్ఓ మాస్ మీడియా అధికారి తిరుపతి రావు కి వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు.సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు రాష్ట్రప్రభుత్వం పెట్టిన పరీక్షను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. ,ఆశ వర్కర్లకు కనీస వేతనం 26,000 అమలుపరచాలన్నారు. పల్స్ పోలియో ,టీబి, మలేరియా తదితర వాటికి అదనపు బిల్లులు చెల్లించాలని ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ముందు జరిగిన ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ ఆశలకు నష్టదాయకమైన పరీక్షను వెంటనే రద్దు చేయాలన్నారు. కనీస వేతనాలు అమలు పరచాలన్నారు. అన్ని రకాల వేధింపులు తక్షణమే ఆపాలన్నారు.సంబంధం లేని పనులు చెప్పరాదని ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో జూన్ 13న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమం ఉంటుందన్నారు. ఇందులో యూనియన్ జిల్లా కార్యదర్శి సాధన, ఉపాధ్యక్షురాలు యాదమ్మ ,పద్మ ,బేబీ, మహాలక్ష్మి ,భాగ్య, మహాలక్ష్మి ,ఆశీర్వాద, సునీత ,మేరీ పాల్గొన్నారు

ఘనంగా ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవం

- 2003 ప్రకారం 18 సంవత్సరాల లోపు పిల్లలు వీటిని అమ్మడం కొనడం నిషేధం
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం రామయ్య భౌలీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి పొగాకు వివిధ రకాలలో వాడడం వల్ల నోటి క్యాన్సర్, లంగ్ క్యాన్సర్ ఇతర భాగాలలోని క్యాన్సర్ కు ఎక్కువగా ఇదే కారణం అవుతుందని ప్రసంగించారు.ముఖ్యంగా ఆడవాళ్లు నోటి ద్వారా పొగాకు,తంబాకు నమలడం చేయకూడదని, అదేవిధంగా మగవారు బీడీలు సిగరెట్లు గుట్కా పాన్ మసాలా వంటి రూపాలలో పొగాకు తీసుకుంటూ ఉంటారని తెలిపారు. దీనివల్ల శరీరంలోని వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోయి మనుషులకు అన్ని రకాల వ్యాధులు త్వరగా వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు.ఈ సందర్భంగా అసంక్రమిక వ్యాధుల ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సంధ్య కిరణ్మయి మాట్లాడుతూ సిగరెట్, ఇతర పొగాకు ఉత్పత్తుల నిషేధ చట్టం 2003 ప్రకారం 18 సంవత్సరాల లోపు పిల్లలు వీటిని అమ్మడం కొనడం నిషేధం అని తెలిపారు. అదేవిధంగా వీటిపై ప్రచారం చేయకూడదని, విద్యాసంస్థలకు దగ్గరలో వీటిని ఉంచడం అమ్మడం నిషేధం, బహిరంగ ప్రదేశాలలో ఎవరైనా ధూమపానం చేస్తే చట్ట ప్రకారం ఫైన్లు వేస్తారని వివరించారు.సమావేశ అనంతరం రామాయబోలి పి.ఎచ్.సి. నుండి శిల్పారామం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీధర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి డాక్టర్ తిరుపతిరావు,స్థానిక వైద్యాధికారి డెంటల్ వైద్యులు నాగరాజు, సుభాష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రిటైర్డ్ ఐన ఎస్ఐ కుర్షీద్ అలీ, ఏఎస్ఐ బీసీ ఈశ్వర్ సన్మానం

నవతెలంగాణ -నాగర్ కర్నూల్ రూరల్

నాగర్ కర్నూలు జిల్లా స్పెషల్ బ్రాంచ్ లో పనిచేస్తూ రిటైర్మెంట్ అయిన ఎస్సై కుర్షీద్ అలీ, ఏఎస్ఐ బిసి ఈశ్వర్ ల కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 35 సంవత్సరాలు డిపార్ట్మెంట్ కు మంచి సర్వీసు అందించినట్లుగానే, మిగతా జీవితాన్ని ఆనందంగా ఉల్లాసంగా ఉత్సాహంగా గడపాలన్నారు.గుళ్ళు గోపురాలు చూడాలన్నారు. లైఫ్‌ను ఎంజాయ్ చేస్తూ గడపాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ సి హెచ్ రామేశ్వర్, ఎస్బిఐ నరసింహ తో పాటు నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ వెల్ఫేర్ అధ్యక్షుడు ఏఎస్ఐ గుణవర్ధన్ ఇతర 40 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వామ్మో.. జూన్

- జూన్12 నుండి ప్రారంభం కానున్న పాఠశాలలు
- ఫీజుల మోతతో తల్లిదండ్రుల పారేషాన్
- తరగతి ఏదైనా ఫీజులు వేలల్లోనే
- నియంత్రణ చేయకపోతే సామాన్యులకు తప్పని ఇబ్బందులు

జిల్లాలో	పాఠశాలలు	విద్యార్థులు	ఉపాధ్యాయుల ఖాళీలు
మహబూబ్‌నగర్	859	79,594	415
వనపర్తి	537	53,600	316
నాగర్‌కర్నూల్	846	82,946	450
గద్వాల	475	71,620	317
నారాయణపేట	511	70,601	470
మొత్తం	3,228	3,58,361	1968



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మరో పాతిక రోజుల్లో బడులు మొదలు కానున్నాయి. నేషనల్, అంతర్జాతీయ, ఇంగ్లీష్ మీడియం పేరుతో జిల్లాలో అనేక పాఠశాలలు నడిపిస్తున్నాయి. గతంలో జిల్లా కేంద్రంలోనే జాతీయ స్థాయి పాఠశాలు ఉండేవి. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. మండలాల పరిధిలోనూ... ఇంగ్లీష్ మీడియంను బోధించే ప్రయివేటు పాఠశాలలు వచ్చాయి. శ్రీచైతన్య కృష్ణవేణితో పాటు అనేక స్థానిక పాఠశాలలొచ్చాయి. ఒకటవ తరగతికి రూ. ఐదు 25 వేల వరకు ఫీజులు ఉన్నాయి. ఇక రెండు, మూడు ఇలా పాఠశాల పెరిగినా కొద్ది ఫీజులు పెరుగుతాయి.10 వరకు వచ్చేసరికి లక్ష వరకు ఫీజు చెల్లించాల్సిందని యాజమాన్యం చేప్తుంది. .మహబూబ్‌నగర్ జిల్లాలో 859 పాఠశాలల్లో 79,594 మంది విద్యార్థులు చదువుతున్నారు.నాగర్‌కర్నూల్ జిల్లాలో 846 పాఠశాలల్లో 82,946 మంది, వనపర్తి జిల్లాలో 537 పాఠశాలల్లో 53,600 మంది, నారాయణపేట జిల్లాలో 511 పాఠశాలల్లో 70,601 మంది, జోగులాంబ గద్వాల జిల్లాలో 475 పాఠశాలల్లో 71620 మంది చదువుతున్నారు. 505 ప్రయివేటు పాఠశాలల్లో 50 వేల మందికి పైగానే విద్యను అభ్యసిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలాలో నాణ్యమైన విద్య అందదన్న కారణంతో ప్రయివేటు బడుల్లో చేర్పి ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు.ఫీజులే కాదు పాఠశాల డ్రస్‌లు, మెస్, రవాణా, షూస్, టై, పుస్తకాలు ఇలా అనేక రకాలుగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఏడాదికి ఒక్కో విద్యార్థి నుండి లక్ష దాక వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యార్థుల నుండి బలవంతంగా ఫీజులు వసూలు చేసే విధానానికి స్వస్థి పలకేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. పదితో పాటు ఇంటర్, డిగ్రీతో పాటు ఇంజనీరింగ్, మెడిసన్, డిప్లామా, సాంకేతిక విద్య నభ్యసించే వారిపై ఏడాదికి ఐదు నుంచి పది లక్షల దాకా ఖర్చు అవుతోంది. అందుకే జూన్ నెల ప్రారంభం అయ్యిందంటే చాలు గుండెల్లో గుబులు రేకెత్తించినట్లుగా ఉంటుంది.

స్థానిక ఆధారంగా ఫీజులు లేవు.

పాలమూరు లాంటి వెనకబడిన జిల్లాల్లో ఫీజులు సైతం తక్కువగా ఉండాలని నిబంధ[illegible] గ్రామీణ ప్రాంతాలలో ఉండే పాఠశాలలకు అదేస్థాయిలో ఫీజులు ఉండాలి. ఈ నిబంధనలేవి అమలులో లేవు. అధిక ఫీజుల విషయమైన పాఠశాలల్లో అడిగినా యాజమాన్యం హైదరాబాద్‌లో ఉండటం వల్ల మనకు సమాధానం దొరకదు. అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలలు, కళాశాలల గుర్తింపు రద్దు చేసి సామాన్యులను ఆదుకోవాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నారు.

ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి

కార్పోరేటు స్థాయిలో విద్య అంటూ ఫీజులను విచ్చల విడిగా వసూలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో అక్కడి ఆర్థిక పరిస్థితులను బట్టి ఫీజులు వసూలు చేయాల్సింది. కాని ఆ నిబంధనలేవి అమలు కావడం లేదు. ఇప్పటికైనా స్థానిక ఆర్థిక పరిస్థితిని బట్టి ఫీజులు వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలి.

ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

ఫీజుల నియంత్రణపై ఎలాంటి నిబంధనలు రాలేదు

ఇప్పటి వరకు ప్రయివేటు పాఠశాలలో ఫీజుల నియంత్రణపై ఎటువంటి విధానాలు రాలేదు.ప్రభుత్వం నుంచి ఒక నిర్ణయం వస్తేనే ప్రయివేటు ఫీజులపై చర్యలు తీసుకుంటాం.ప్రభుత్వ పరంగా పుస్తకాలు, బట్టలు ఇప్పటికే వచ్చి ఉన్నాయి. పాఠశాలలు ప్రారంభం కాగానే ఎటువంటి ఆటంకాలు లేకుండా తరగతులను నిర్వహిస్తాం.

రవీందర్,డీఈఓ మహబూబ్‌నగర్

జూన్ వస్తోందంటే చాలు జిల్లా ప్రజలు

వణికిపోతారు.వచ్చే నెల 12 నుంచి పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్నాయి. తమ పిల్లలను ప్రయివేటు బడికి పంపించాలంటే వేలకు వేలు ఫీజులు చెల్లించాలి.తరగతి ఏదైనా ఫీజులు మాత్రం వేలల్లో ఉంటున్నాయి. బడి ఫీజులు, బట్టలు, పుస్తకాలు, మెస్‌చార్జీలు, రవాణా ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి.జిల్లాలో కార్పోరేటు స్థాయిలో నిర్వహించే పాఠశాలలు డీఈఓ నియంత్రణ చేయడం లేదు. మాకు మంత్రులు, ఎమ్మెల్యే, ప్రభుత్వ అండదండలు ఉన్నాయంటూ... అధికారులనే బెదిరిస్తున్నారు.ఇప్పటికైనా విద్యావిభాగంలో కార్పోరేటు బడులకు నియంత్రణ చేపట్టాలని విద్యార్థి సంఘం నాయకులు కోరుతున్నారు.



గట్టు ప్రభుత్వ పాఠశాలలో మధ్యలోని నిలిచిన భవనం (ఫైల్)

నిందితులను కఠినంగా శిక్షించాలి...

- బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్‌లోని సాయి మల్లికార్జున వైన్స్ దగ్గర జరిగిన సంఘటనలో మృతి చెందిన శ్రీకాంత్ యాదవ్ కుటుంబాన్ని గురువారం అడ్డాకుల మండలంలోని బలీదుపల్లి గ్రామంలో బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు కలిసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఈ సందర్భంగా సంగెం సూర్యారావు మాట్లాడుతూ సంఘటన జరిగి నెల రోజులు కావస్తున్న ఇంతవరకు అసలు నిందితులను పట్టుకోకుండా కాలయాపన చేయడం మృతి చెందిన శ్రీకాంత్ యాదవ్ కుటుంబానికి తీరని వేదనని మిగులుస్తున్నారని మండిపడ్డారు.దీని వెనక ఎన్ని రాజకీయ ఒత్తిళ్లు ఉన్న చట్టం తన పని తాను చేసుకు పోవాలని లేనిపక్షంలో నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించేంతవరకు బీసీ సమాజ్ బాధిత కుటుంబ తరఫున పోరాడు తుందన్నారు. జిల్లా పోలీస్ పెద్దలు ఈ విషయంలో కలు గజేసుకోవాలని బాధిత కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల ఇక్కడ జరిగిన



ఈ సంఘటనను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం కొరకు పోరాడుతామన్నారు.చేతికొచ్చిన కొడుకు దూరమైతే వాళ్ల కుటుంబం పడే బాధవర్ణణ తీతమన్నారు. ఈ విషయంలో పోలీసులు, నాయకులు స్పందించి మిగతా నిందితులను పట్టుకొని శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఏం. శ్రీనివాస్ సాగర్, బీసీ సమాజ్ కో కన్వీనర్ సవారి సత్యం,పెద్దమందడి మాజీ ఎంపీపీ దయాకర్, పెద్దమందడి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వేణు, కురుమూర్తి, మహేష్,శ్రీధర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో సమన్వాయం శణ్ముఖ శర్మ ప్రవచనం

- పండితులు ఆధ్యామిక ఆచార్యాలు బాదిమి శివకుమార్
- చంద్రాగర్డెన్స్‌లో సమన్వయ సరస్వతి కార్యక్రమం

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



సమాజంలో సమన్వాయం శణ్ముఖ శర్మ ప్రవచనమని పండితులు ఆధ్యామిక ఆచార్యాలు బాదిమి శివకుమార్ అన్నారు. శనివారం జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలోని చంద్ర గార్డెన్‌లో ఏర్పాటు చేసిన బ్రహ్మశ్రీ సామవేద షణ్ముఖ శర్మ ప్రవచన కార్యక్రమంలో గురించి ఆయన మాట్లాడారు ప్రపంచానికి జ్ఞానోద యం కల్గించిన ధర్మాన్ని మనం ఆచణలో పెట్టిన నాడే సమా జంలో సమ న్వాయం జరుగు తోంద న్నారు. మతం ఏదైనా.. మనం ఆచరించే విధానాం లోనే ఉంటుం దన్నారు. సమాజంలో ఆధునిక కాలానికి అనుగుణ్యమైన రితీలో శాస్త్ర రహస్యాలను బోధించాల్సిన అవసరం ఉందన్నారు. మధ్యహ్నం 1 గంటల నుండి ఐదు గంటలకు జరిగే కార్యక్రమంలో శోభా యాత్ర, జ్యోతిప్రజ్వలన, సరస్వతి పూజ, గురు లకు సన్మానం మొదలగులని ఉంటా యని గుర్తు చేశారు. ముందుగా సభాధ్యక్షుల తోలి పలుకులు, ప్రవచ నాలు ,ఉంటాయనిగుర్తు చేశారు. కార్యక్ర మానికి సంబంధించి ఆహ్వానితులుగా బాదెపల్లి శంకర్‌బాబు, మిర్యాల వేణు గోపాల్, బేజగం గోపాల్, బోడ్ల విజయకుమార్, కాలురు జనార్ధన్, వాసవి నర్సిములు, మంచన వితలయ్య రవిందర్, విశ్వనాథ్, కుమార్‌స్వామి, ఝావర్, లక్ష్మినారాయణ ,కిషోర్, తదితరులు పాల్గొంటారు.

కాంగ్రెస్ కేసీఆర్‌ను తక్కువ చేసి చూపించాలనే ప్రయత్నం సరికాదు:మాజీ మంత్రి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తోనే తెలంగాణ సాధ్యమైందని, ఆయన చేసిన పోరాటం వల్లే అన్ని పార్టీలు ముందు వచ్చి మద్దతు ఇచ్చాయని,కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ ను తక్కువ చేసి చూపించాలనే ప్రయత్నం సరికాదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం మహబూబ్నగర్ పట్టణం లోని న్యూ టౌన్ ల గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెచ్చుకున్న తెలంగాణను10 సంవత్సరాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కెసిఆర్ ఎంతో కృషి చేశారన్నారు. పదేళ్లలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కేసీఆర్ పాలనా సాగిందని, ఇంటిం టికి నల్ల ఇచ్చి తాగునీరు అందించామని,రైతులకు పెట్టుబడి, నాణ్యమైన కరెంటు, చివరికి పండించిన పంట కూడా కొనుగోలు చేసామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో విత్తనాల కోసం రైతులు ఎప్పుడు చెప్పులు క్యూ లైన్లో పెట్టలేదు కానీ నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడవకముందే రైతులు అన్ని రకాలుగా తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకుల పై విమర్శలు మాని ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు దృష్టి పెట్టాలని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకు కృషి చేయాలని కోరారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలని మోసం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.తమ హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ని 80 శాతం పూర్తి చేసామని, మిగిలిన పనులు పూర్తి చేసి రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించాలని పేర్కొన్నారు. టిఆర్ఎస్ సమయంలో ప్రారంభించిన పనులు పూర్తిచేస్తే కెసిఆర్ కు పేరు వస్తుందని అభివృద్ధి పనులు నిలిపి వేయడం సరికాదని ఎద్దేవా చేశారు. పోరాటాలకు తెలంగాణ పుట్టిన ఇల్లు దాన్ని మరవద్దని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర చిహ్నాలు మార్పు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, కౌన్సిలర్ లు గణేష్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్,రామకృష్ణ, సతీష్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం....

జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు.ఒకటవ తేదీన సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ నుండి బయలుదేరి అమరవీరుల స్తూపం (గన్ పార్క్) వద్ద ఉద్యమ రథసారథి కేసీఆర్ నాయకత్వంలో ఘన నివాళి అర్పించడం జరుగుతుందన్నారు. రెండవ తేదీన ఉదయం 9 గంటలకు తెలంగాణ భవన్ లో జరుగనున్న జెండా ఆవిష్కరణ కార్యక్రమం,కేసీఆర్ ఆధ్వర్యంలో సభ ఉంటుందన్నారు. మూడో తేదీన జిల్లా పార్టీ ఆఫీసులలో జిల్లా అధ్యక్షులతో కలిసి, జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... కేసీఆర్ పది ఏండ్లలో తెలంగాణను అభివృద్ధి.. సంక్షేమంలో పరుగులు తీయించారన్నారు. 2014 కంటే ముందు తెలంగాణ ఆ తరువాత తెలంగాణను ఒకసారి ప్రజలు గమనించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు అన్నీ రకాల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

జిల్లా పంచాయతీ అధికారికి ఘనంగా వీడ్కోలు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు సుదీర్ఘకాలం జిల్లాలో పనిచేసే పదవి విరమణ సందర్భంగా ఆ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ తో ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాళికాదేవి ఫంక్షన్ హాల్ లో పదవి విరమణ సభను ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని పంచాయతీ కార్యదర్శి పంచాయత్ శాఖలో పనిచేస్తున్న ఉన్నత అధికారులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ మాట్లాడుతూ ఈ జిల్లాలో సుదీర్ఘకాలం పని చేసిన వెంకటేశ్వర్లు గ్రామ పంచాయితీల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసు కున్నారు. ప్రతి ఒక్కరూ ఆయన పని విధానం నుండి నేర్చుకున్న విషయాలు భవిష్యత్తులో కొనసాగించాలని సూచించారు.

ముగిసిన ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

- డీఐఈఓ
- చివరి రోజు పరీక్షలకు 335 మంది గైర్హాజరు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియేట్ ప్రథమ, ద్వితీయ సం. సప్లమెంటరీ ప్రధాన పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా. శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో శుక్రవారం ప్రథమ, ద్వితీయ సం. కెమిస్ట్రీ, కామర్స్ సబ్జెక్టులకు పరీక్ష నిర్వహించారు. 21 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం మొత్తం 3335 మంది విద్యార్థులకు గాను 3117 మంది హాజరయ్యారు. 218 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హాజరైనవారిలో మొత్తం ప్రథమ సం. 2904 జనరల్,213 ఒకేషనల్ విద్యార్థులున్నారు. రెండవ సంవత్సరం మొత్తం 1265 మంది విద్యార్థులకు గాను 1148 మంది హాజరయ్యారు. 117 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హాజరైనవారిలో మొత్తం ద్వితీయ సం.1038 జనరల్, 110 ఒకేషనల్ విద్యార్థులున్నారు. చివరి రోజు డీఈసీ బృందం బాలానగర్ మరియు స్థానిక ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల కేంద్రాలను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. కేంద్రాల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సూచనలు చేసారు. ఇంటర్ బోర్డు నియమ నిబంధనల మేరకు పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు నిర్వహించారు. పరీక్షల చివరిరోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు కోసం ఏర్పాటు చేసారు. పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకొనేలా తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రధాన పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం ఛీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ సీయస్,డిపార్ట్ మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్, కార్యాలయ సిబ్బంది సందీప్, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో సేవ చేస్తేనే గుర్తింపు: కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి

ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ అంకిత భావంతో ప్రజలకు సేవ చేసిన వారిని ప్రజలు ఎన్నటికీ మరచిపోరని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెంట్ గా పని చేస్తూ పదవి విరమణ చేసిన తహసీల్దార్ ముత్యాలు ను జిల్లా యంత్రాంగం ఘనంగా సన్మానం చేశారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు.. కలెక్టర్ ముత్యాలు తన పదవి కాలంలో నిర్వహించిన విధులు వారి అంకిత భావాన్ని ప్రశంసించారు. ప్రజలకు సేవ చేసే ఉద్యోగులను ప్రజలు ఎప్పటికీ మరచిపోరని తెలిపారు. ఉద్యోగులు ప్రజలకు సేవ చేసే సేవాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

నిబంధన ప్రకారం ఉపాధి పనులు చేపట్టాలి

నవతెలంగాణ - వీపనగండ్ల



ప్రభుత్వ నిబంధనల, కొలతల ప్రకారం ఉపాధి పనులు చేపట్టాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీ శేఖర్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని గోవర్ధనగిరిలో ఉపాధి పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కూలీలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొలతల ప్రకారం ఉపాధి పనులు చేపడితేనే కూలీలకు గిట్టుబాటు కూలి రావడం జరుగుతుందన్నారు. కూలీలు కొలతల ప్రకారం చేయకుండా ఇష్టం ఉన్నట్లు చేస్తే డబ్బులు సరిగా రావని కూలీలకు సూచించారు. పనికి రాకుండా ఎవరైనా పేర్లు నమోదు చేస్తుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మాస్టర్‌లో పనికిరాని వాళ్ళ పేర్లు నమోదు చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఫీల్డ్ అసిస్టెంట్‌కు హెచ్చరించారు. అనంతరం ఉపాధి కూలీలకు పే స్లిప్పులు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

ధన్వంతరి సాయిరాం ఆయుర్వేద ఔషధశాల సీజ్

- రాష్ట్ర ఆయుష్ డిపార్ట్‌మెంట్ ఉప డైరెక్టర్ డాక్టర్ హేమలత

నవతెలంగాణ - వనపర్తి



వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ధన్వంతరి సాయిరాం ఆయుర్వేద ఔషధ దవఖానను సీజ్ చేసినట్లు రాష్ట్ర ఆయుష్ డిపార్ట్‌మెంట్ ఉప డైరెక్టర్ డాక్టర్ హేమలత తెలిపారు. ధన్వంతరి సాయిరాం ఆయుర్వేద ఔషధ దవఖానను ఆమె శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. దవాఖానలోని మందులను సేకరించారు. నిబంధనలకు విరుద్ధంగా మందులను విక్రయిస్తున్నట్లు గుర్తించి శాంపిల్స్ సేకరించారు. సేకరించిన మందులను హైద్రాబాద్ కేంద్రీయ ఔషధశాలకు పంపి పరీక్షలు చేసిన తరువాత చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డా.వంశీకృష్ణ, డెమో చంద్రయ్య, హెల్త్ హెడయూకెటర్ మధు, నర్సింహ్మ రావు పాల్గొన్నారు.



ఇండియా కూటమి గెలిస్తేనే.. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్

నవతెలంగాణ - వనపర్తి

దేశంలో మొట్టమొదటిసారిగా ఉమ్మడిగా ఏర్పడిన ఇండియా కూటమి గెలిస్తేనే ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం అవుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్ అన్నారు. సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులు జిల్లా కేంద్రంలోని ఎంవైఎస్ బ్యాంకెట్ హాల్లో శుక్రవారం రెండవ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ప్రజాస్వామ్యం అనేది ఉండదన్నారు. రాజ్యాంగాన్ని మార్చడం, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు రద్దు చేసే ఆలోచన చేయడం, ప్రశ్నించే గొంతుకలను జైల్లో పెట్టి నిర్బంధించడం చేస్తారన్నారు. లౌకిక వ్యవస్థ అనేది లేకుండా చేయడం బీజేపీ, ఆర్ఎస్ఎస్ నైజం అన్నారు. మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనలు భవిష్యత్తులో పెరిగే ప్రమాదం ఉందన్నారు. దేశ సంపదను కార్పొరేటర్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పే విధంగా ప్రయత్నిస్తుందన్నారు. కాబట్టి కేంద్రంలో బీజేపీ కాకుండా ఇండియా కూటమి వస్తే లౌకిక ప్రజా స్వామ్యం వర్ధిల్లుతుందన్నారు. భారతదేశ వ్యాప్తంగా సర్వేలు, విశ్లేషకులు చెబుతున్న ప్రకారం ఇండియా కూటమి అధికారంలోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో మరమ్మత్తుల పరిశీలన



నవతెలంగాణ - వనపర్తి

ప్రభుత్వ బడుల్లో పిల్లలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద మరమ్మత్తు పనులు వేగంగా జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని వడ్డెగేరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జడ్పీహెచ్ఎస్ ఉర్దూ పాఠశాలను సందర్శించారు. బడుల్లో మరమ్మత్తు పనులు వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పనుల నిర్వహణలో ఎక్కడా అలసత్వానికి తావివ్వకూడదని తెలిపారు. తాగునీటి వసతి, వంట గది, మరుగుదొడ్లు సహా అన్ని పక్కాగా ఉండేలా మరమ్మతులకు చర్యలు తీసుకోవాలన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి డి.చంద్రశేఖర్, కొత్తకోట ఏడిఏ దామోదర్, ఆత్మకూరు తహసీల్దార్ రాజు, ఎంఈఓ భాస్కర్, ఎంపీఓ నర్సింగ్ రావు, ఎంపీడీఓ సుజాత, ఏఈఓ మహేశ్వరి, ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ధూమపానం వద్దు.. జీవితమే ముద్దు

- డాక్టర్ భవాని రెడ్డి
- ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం



నవతెలంగాణ - మదనాపురం

ధూమపానం మానుకొని జీవితాన్ని చక్క దిద్దుకోవాలని డాక్టర్ భవాని రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు వాడి కాన్సరుకు గురి కావద్దని సూచించారు. గుట్కాలు తిని నోటి క్యాన్సర్ తెచ్చుకోవద్దని వెల్లడించారు. అనంతరం ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించి అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మండల హెల్త్ సూపర్వైజర్ ప్రమీల, డీఈఓ విజయ్, ఏఎన్ఎంలు, ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరు : పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా సందర్భంగా పట్టణ ప్రజలతో ప్రతిజ్ఞ చేశారు.ఇ కార్యక్రమంలో MLHP Dr వినీల మేడం, హెల్త్ సూపర్ వైజర్ సూర్య నారాయణ,హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, ANM వెంకటమ్మ, వెంకటనరసమ్మ, ఆశ కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

100 చెంచు కుటుంబాలకు ఉపాధి

- రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్

నవతెలంగాణ-అచ్చంపేట

100 చెంచు కుటుంబాలు ఉపాధి కల్పిస్తామని, చెంచులక్ష్మి మ్యూజియం పూర్తిస్థాయి హంగులతో పునరుద్ధరిస్తామని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఉదయ్‌కుమార్‌తో కలిసి నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలోని మున్ననూరు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన చెంచులక్ష్మి మ్యూజియం పరిసరాలు, షాపింగ్ కాంప్లెక్స్ స్థలాన్ని పరిశీలించారు. మ్యూజియంలో ఉన్న మరమ్మతులను చేపట్టేందుకు ప్రణాళికలు తయారుచేసి పంపించాలని అధికారులను ఆదేశించారు. మ్యూజియం ఆవరణలో పర్యాటక షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి 100 మంది చెంచులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అనంతరం సానిటరీ నాప్కిన్ కేంద్రం పరిశీలించి, యంత్రాలు ప్లాన్ చేయడం లేదని చెంచు మహిళలు తెలపడంతో భద్రాచలంలో నడిచే నాప్కిన్ కేంద్రం మాదిరిగానే ఈ యంత్రాలు పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మున్ననూర్ ఐటీడీఏ కార్యాలయంలో అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఇన్‌ఛార్జి పీఓ రోహిత్ గోపిడి, డీటీడీఓ కమలాకర్ రెడ్డి ఐటీడీఏఓ జాఫర్, జీసీసీ మేనేజర్ సంతోష్, ఇంజినీరింగ్ శాఖ డీఈ వెంకటేశ్వర సింగ్, తహసిల్దార్ సరిత, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో నాణ్యమైన పత్తి వరి విత్తనాలు

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- మన గ్రోమోర్, అగ్రి రైతు సేవ, జై కిసాన్ కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ - వనపర్తి / ఆత్మకూరు

వర్షాకాలం సాగుకు అవసరమైన నాణ్యమైన పత్తి, వరి విత్తనాలు డీలర్ల దగ్గర అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందనవసరం లేదని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. శుక్రవారం జిల్లా పరిధిలోని కొత్తకోట మండల కేంద్రంలోని మన గ్రోమోర్, ఆత్మకూరు మండల కేంద్రంలోని అగ్రి రైతు సేవ కేంద్రం, జై కిసాన్ దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దుకాణాల్లో విత్తనాలు, ఎరువుల నిల్వలు, అమ్ముడైన వాటి రికార్డులను పరిశీలించారు. ఎక్కువగా ఏ బ్రాండ్ విత్తనాలకు డిమాండ్ ఉందని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వర్షాకాలం పత్తి సాగుకు సరిపడా నాణ్యమైన పత్తి, వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. జిల్లాకు 14,350 పత్తి విత్తనాల పాకెట్స్ రాగా, అందులో ఇప్పటి వరకు కేవలం 2,512 అమ్ముడయ్యాయని తెలిపారు. విత్తనాలకు సంబంధించి ఎక్కడైనా కొరత ఉంటే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నెంబర్ 08545 233525 కి కాల్ చేయమని సూచించారు. కంట్రోల్ రూమ్‌లో స్టాక్ పోసిషన్ వివరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా అధికారులకు సూచించారు. విత్తనాల విషయంలో రైతులను మోసం చేసే ఘటనలు చోటుచేసుకోకుండా మండలాల వారీగా తనిఖీ వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులతో బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీ లు చేసి నాసిరకం విత్తనాలు అమ్మే వారిని గుర్తించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. ఎవరైనా నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లేబుల్, పాకింగ్ లేని విత్తనాలు అమ్మకూడదన్నారు. ఇకపోతే ఫర్టిలైజర్స్‌కు సంబందించి కూడా సరిపడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డి.చంద్రశేఖర్, ఏడీఏ దామోదర్, వ్యవసాయ విస్తరణ అధికారికి మహేశ్వరి, మండల తహసీల్దార్ రాజు, మండల విద్యాధికారి భాస్కర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



ఆశా వర్క్‌ర్‌లకు పరీక్షను రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు

నవతెలంగాణ - వనపర్తి



ఆశా కార్యకర్తలకు నష్టం కలిగించే పరీక్షను పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఎంహెచ్ఓ, కలెక్టర్ కార్యాలయ ఏవోలకు ఆశా కార్యకర్తలకు పరీక్ష పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు నేటికీ ఫిక్స్ వేతనం లేదని, ఫిక్స్ వేతనం కోసం ఉద్యమించాలన్నారు. ఆశ వర్కర్స్‌కు నష్టం కలిగించేలా, ఉద్యోగులను ఇబ్బంది పెట్టే సమస్యలు సృష్టించి ఆశ వర్కర్స్‌కు పరీక్ష పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించడం తగదన్నారు. చదువుతో సంబంధం లేకుండా కొంతమంది ఆశ వర్కర్లు ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఆశ వర్కర్లు ఒకవైపు పనిభారంతో ఇబ్బంది పడుతుంటే రిటైర్మెంట్ అయ్యే వయసులో పరీక్ష పెడతామనడం సరైనదికాదన్నారు. పరీక్షను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పల్స్ పోలియో, లెప్రసి తదితర పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలన్నారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జూన్ 1న పీహెచ్‌సీలలో మెడికల్ ఆఫీసర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని, జూన్ 13న జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేయాలని సంఘం పిలుపునిచ్చిందన్నారు. ఈ కార్యక్రమాలను ఆశ వర్కర్స్ అందరూ కలిసికట్టుగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుచ్చమ్మ, సునీత, జిల్లా నాయకురాలు దేవమ్మ, శాంతమ్మ, శ్యామల, పార్వతి, అర్చన, తదితరులు పాల్గొన్నారు.

2024 విద్యా సంవత్సరంలో శత శాతం విద్యార్థుల నమోదు జరగాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ - వనపర్తి

ఈ విద్యా సంవత్సరంలో ఏ ఒక్క బడి ఈడు పిల్లలు బడి బయట లేకుండా ప్రతి ఒక్కరికీ పాఠశాలలో చేర్పించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఐడీఓసీలోని సమావేశ మందిరంలో బడి బాట కార్యక్రమం సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, ఎలాంటి భేదభావం లేకుండా చదువుకునే హక్కు ప్రతి ఒక్క పిల్లలకు కల్పించడం జరిగిందన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, ప్రత్యేక పరిస్థితుల ప్రభావం వల్ల కొంత మంది పిల్లలు పాఠశాలలకు వెళ్లకుండా చదువుకు దూరమవుతారని, ఎలాంటి వాటిని గుర్తించి పాఠశాలల్లో పేర్లు నమోదు చేయించాలన్నారు. కొంత మంది తల్లిదండ్రులు వారి ఆర్థిక స్థోమత లేకున్నా తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని అప్పులు చేసి ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న నాణ్యమైన విద్యపై వారికి అవగాహన కల్పించాలన్నారు. బడిబాట కార్యక్రమం జూన్ 3 నుండి 19 వరకు నిర్వహించడం జరుగుతుందనీ, షెడ్యూల్ ప్రకారం రోజువారీ కార్యక్రమాలు నిర్వహిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించడం జరిగిందని, దీనికి తోడు ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. అలాంటప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లోనే అధికంగా నమోదు చేయించాలన్నారు. మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం జూన్ 3 నుండి 19 వరకు గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తూ, విద్యార్థులను గుర్తించి విద్య



ప్రాముఖ్యతను వివరిస్తూ వారికి ప్రభుత్వ పాఠశాలల్లో పేర్లు నమోదు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్.ఎల్. ఎన్ ప్రోగ్రాం ద్వారా సాధించిన ప్రగతిని గ్రామాల్లో వివరించాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉన్న పంచాయతీ సెక్రటరీ, మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ ప్రజలు, అంగన్వాడీ కార్యకర్తలతో సమన్వయం చేసుకోవాలని ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతం గణనీయంగా పనిచేయాలని సూచించారు. ఉపాధ్యాయులు అందరూ గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉంటూ ఏ ఒక్క విద్యార్థి బడి బయట ఉండకుండా పాఠశాలల్లో పేర్లు నమోదు చేయించాలని సూచించారు. విద్యార్థి యొక్క సామర్థ్యాలను గుర్తించి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు దిశా నిర్దేశం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా అధికారులు, మహిళా సమాఖ్య అధ్యక్షులు, ఎంఈఓలు, మండల అభివృద్ధి అధికారులు, ఎంపీఓలు, క్లస్టర్ హెడ్మాస్టర్‌లు పాల్గొన్నారు.

గిరిజనులపై ఎస్సై దాడులను ఆపండి

- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాల్యా నాయక్

నవతెలంగాణ - పానగల్

మా అనుమతి లేకుండా మా ఇంట్లో తాళాలను ఎర్రగుట్టి మా దుస్తులను ధ్వంసం చేస్తున్నారు. కన్నీరు మున్నీరుగా ఇనిపిస్తున్న 95 సంవత్సరాల వృద్ధురాలు హసలి మా ఇంట్లో దాడులు నిర్వస్తున్న ఎస్సై అధికారుల జులుం ఆపాలి, బ్రతుకు తెరువు కోసం ఉపాధి కల్పించాలని గిరిజనులు వచ్చిన ఎక్సైజ్ అధికారులకు మొరపెట్టుకున్నారు. పానగల్ మండలం తెల్ల రాళ్లపల్లి తండాలో శుక్రవారం ఎస్సై అధికారులు ఉండాలపై దాడులు నిర్వహించారు గిరిజన మహిళలు వృద్ధులు వికలాంగులు చూడకుండా, కనికారం చూడకుండా ఇంటి తాళాలను పలగొట్టి దుస్తులను సమగ్రని దూసం చేయడం సరైన విధానం కాదని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం.బాల్య నాయక్ అన్నారు. తండాలో పలగొట్టిన విషయం తెలుసుకున్న తెలంగాణ గిరిజన సంఘం బృందం తండాలో సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న వృద్ధులు వికలాంగులు తమ ఇంటిని పలగొట్టిన తాళాలను అన్యాయాన్ని వివరించినట్లు పేర్కొన్నారు. తండాలో 70 శాతం మంది గిరిజనులు బ్రతుకు తీరు లేక వలస వెళ్లారన్నారు. ఏ ఇంటికి చూసినా తాళాలు ఉన్నట్లు వారు వివరించారు. వలస వెళ్లిన ఇంటికి తాళాలను పగలగొట్టి ఇంట్లో ఉన్న సామాన్లను సమగ్రని పగలగొట్టడం సరైన విధానం కాదని వారు వివరించారు. ఆ గ్రామానికి చెందిన 95 సంవత్సరాల వృద్ధురాలు అసలి, వికలాంగుడు భాష నాయక్ ఇంటిని పగలగొట్టి సమగ్రని ధ్వంసం చేశారని వారు ఆరోపించారు. తమ ఇంటి యజమాని అనుమతి లేకుండా ఎక్సైజ్ అధికారులు తాళాలు పలుగొట్టడం సరైన విధానం కాదని వాళ్లు ప్రశ్నించారు. గిరిజల్లకు ఇలాంటి ఉపాధి లేక ఖాళీ కడుపు పెడికిలి మెతుకులు వలస వెళ్లిన గిరిజలకు ప్రభుత్వం ఉపాధి చూపడం లేదు. ఎస్టీ కార్పొరేషన్ నుండి వారికి ఎలాంటి సాయం అందించడం లేదు. గత ప్రభుత్వం గుడుంబా తయారు చేసే వారికి ఆర్థిక సాయం కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ అందించడం లేదన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వ స్పందించి గుడుంబా తయారు చేసే వారికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బాబు నాయక్, మహిళా సంఘం అధ్యక్షురాలు చిట్టమ్మ, లక్ష్మి, జానమ్మ, తదితరులు పాల్గొన్నారు.





రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ

- జూన్ 2వ ఆవిష్కరించడం ఉన్న సీఎం
- బీఆర్ఎస్‌లో ఉద్యమకారులకు అన్యయం
- జయ జయ హే గీత సృషికర్త కవి అందెశ్రీ
- కాంగ్రెస్ నాయకులు, వాల్మీకి నేత మండ్ల దేవన్న నాయుడు

నవతెలంగాణ-వనపర్తి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం పాట జనాల్లోకి ఎంతో బలంగా వెళ్ళిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని, దానినే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర గీతంగా ప్రకటించనుందని కాంగ్రెస్ నాయకులు, వాల్మీకి నేత మండ్ల దేవన్న నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం పాటను రేవంత్ రెడ్డి క్యాబినెట్ రాష్ట్ర గీతంగా ఆమోదించి జూన్ రెండున ఆయన తెలిపారు. ఉద్యమకారుల తరపున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 9 డిసెంబర్ 2009 తర్వాత జయ జయహే తెలంగాణ పాట కోట్లాది మందికి చేరువైందని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక ఈ పాటను రాష్ట్ర గీతంగా ప్రకటిస్తామని గత టిఆర్ఎస్ పార్టీ, రాజకీయ పార్టీగా మారి తెలంగాణ ప్రజలకు ద్రోహం చేసిందని పేర్కొన్నారు. ద్రోహులకు అండగా నిలిచి, ఉద్యమకారులను పట్టించుకోకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమంది ఉద్యమకారుల జీవితాలు రోడ్డున పడ్డాయని మండ్ల దేవన్న నాయుడు అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకలకు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ చేతుల మీదుగా తెలంగాణ గీతాన్ని విడుదల చేయనున్నారన్నారు. ఈ పాటను అన్ని పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆలపించేలా రూపొందించాలని ఆయన కోరారు.

నకిలీ విత్తనాలపై ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-వనపర్తి



విత్తనాల అక్రమ రవాణాలను, అక్రమ నిలువలను అడ్డుకోవడానికి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ రక్షిత కె.మూర్తి తెలిపారు. విత్తనాలు అక్రమ రవాణా జరగకుండా పట్టణంలోని విత్తన గోడౌలను పోలీసు, రెవెన్యూ, వ్యవసా య అధికారులతో కలిసి తనిఖీ నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విత్తనాల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి, అక్రమ నిలువలు జరగకుండా అడ్డుకోవడానికి రెవెన్యూ, పోలీస్ అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా విత్తన గోడౌన్స్ వద్ద అధికా రులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానంగా గోడౌన్స్‌లో ఎటువంటి నకిలీ విత్తనాలు లేకుండా విత్తన సంచులను పరిశీలించి తనిఖీ చేస్తరు నిలువల ప్రతి ఒక్క రాకపోకలను, సమయం, తేదీ, పేరుతో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో నకిలీ విత్తనాలను పూర్తిగా అడ్డుకోవడానికి మండలాల వారీగా వ్యవసాయ అధికారులతో కలిసి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. నకిలీ విత్తనాల అడ్డుకట్టకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ నకిలీ విత్తన వ్యాప్తిని అడ్డుకుంటున్నట్టు తెలియజేశారు. ప్రజలు, రైతులు అక్రమ నిలువలపై, రవాణాపై, నకిలీ విత్తన తయారీపై ఎటువంటి సమాచారాన్ని అయినా జిల్లా పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | జూన్ 01, 2024 | www.navatelangana.com

7ఎ సైడ్ జిల్లా ఫుట్‌బాల్ టోర్నమెంట్

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జూన్ 1, 2 తేదీల్లో నాగర్‌కర్నూల్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 7ఎ సైడ్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ జరగనుంది. ఇట్టి టోర్నమెంట్‌కు ముఖ్య అతిథులుగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, జిల్లా ఎస్పీ, జిల్లా డీవైఎస్‌ఓ సీతారాం నాయక్, స్థానిక బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు లత సీఎస్ఆర్ కరస్పాండెంట్ చంద్రకళ విచ్చేస్తున్నారు. ఈ టోర్నమెంట్‌కు మొదటి బహుమతిగా రూ.10వేలు, రెండో బహుమతిగా రూ.5వేలు, కప్స్ విజేతలకు అందజేస్తారు. అలాగే భోజనం, వసతి కల్పించబడును. ఈ టోర్నమెంట్‌కు వచ్చే వారు తమ వెంట తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకురావాలని, లేనియెడల ఆ జట్టును టోర్నమెంట్ నుంచి బహిష్కరిస్తారు. టోర్నమెంట్‌లో రెఫ్రి నిర్ణయమే తుది నిర్ణయంగా తీసుకోబడునని జిల్లా ఫుట్ బాల్‌అసోసియేషన్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్లో ఆర్గనైజర్స్ సభ్యులుగా పీఈటీ నరేష్ సీనియర్ ప్లేయర్స్ మనోహర్, జీవన్ కుమార్, హేమ, వరుణ్, శ్రీకాంత్ పాలకొనున్నారని తెలిపారు. మీ జట్ల పేర్లను నమోదు చేసుకోవాల్సిన ఫోన్ నెంబర్లు 9398101895, 8341495728.

విత్తనాల కొనుగోలుపై అవగాహన సదస్సు



నవతెలంగాణ - బల్మూరు

మండలంలోని అన్ని గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపైన అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులలో ఆయన మాట్లాడుతూ రైతులు ముఖ్యంగా ప్రత్తి విత్తనాలు లైసెన్సు కలిగిన ఏదైనా డీలర్ వద్దనే కొనాలన్నారు. కొనుగోలు చేసిన విత్తనాలకు రసీదు కచ్చితంగా తీసుకోవాలన్నారు. రసీదులో విత్తన రకము, లాట్ నెంబరు, మోతాదు, ధర సరిచూసుకోవాలన్నారు. పంట కాలం పూర్తి అయ్యేవరకు రసీదు భద్రపరచుకోవాలన్నారు. లూజ్ విత్తనాలను కొనకూడదని, లైసెన్సు లేకుండా ఎవరైనా విత్తనాలు అమ్మాలని చూసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నకిలీ విత్తనాలు లేదా లూజు విత్తనాలను అమ్మిన వారిని గుర్తించి వ్యవసాయ శాఖ లేదా పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు, రైతు కూలీలు ఉన్నారు.

ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీను నాయక్

నవతెలంగాణ- కల్వకుర్తి



ఎన్ఎస్‌యూఐ నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కల్వకుర్తి పట్టణానికి చెందిన జర్పుల శ్రీను నాయక్‌ను నియమిస్తూ పార్టీ నాయకులు ఉత్తర్వులు జారీ చేశారు. కల్వకుర్తి ప్రాంతంలో ఎన్ఎస్‌యూఐలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేసిన శ్రీను నాయక్‌కు రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ శుక్రవారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షులు పదవి కట్టబెట్టిన బల్మూర్ వెంకట్‌కు కృతజ్ఞతలు తెపారు. నాపై ఉంచిన నమ్మ కాన్ని వమ్ము చేయకుండా విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీని జిల్లాలో మరింత బలోపితం చేయడానికి ప్రయత్నిస్తానన్నారు.

బడిబాటపై సమీక్ష సమావేశం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల అభివృద్ధి కార్యాలయంలో బడిబాట సమీక్ష సమావేశం ఎంపీడీవో జీ.కథలప్ప అధ్యక్షతన నిర్వహించారు. జూన్ 3 నుండి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన తెలిపారు. గ్రామాలలో బడికి దూరంగా ఉన్న పిల్లలను విధిగా బడికి వచ్చేటట్లు, అదేవిధంగా వలసలు పోయిన తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంటి దగ్గరనే వదిలిపెట్టి పోతున్నారు. అలాంటి పిల్లలను గుర్తించి స్కూల్‌కు వచ్చే విధంగా వాళ్లకు అవగాహన కల్పించి తప్పక స్కూల్లో చేర్పించేలా ఉపాధ్యాయులు బాధ్యతగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీరాములు, మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, ఎంపీఓ రాముల నాయక్, జడ్పీహెచ్ఎస్ బాయ్స్ బిజినపల్లి హెచ్ఎం రాములు, ఏటీఎం రజిత, అంగన్వాడీ సూపర్వైజర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం తీరుతెన్నులుపై సెమినార్

- ఏఐఎం అధ్యక్షులు టి.మద్దిలేటిలి

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా నల్లవెల్లి రోడ్డులో ఉన్న ఎస్ఎల్ఎన్(శ్రీ లక్ష్మీ నారాయణ) ఫంక్షన్ హాల్‌లో గౌతమబుద్ధ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగం తీరుతెనులు అంశంపై రెండు రోజులపాటు సెమినార్ నిర్వహించినట్లు ఏఐఎం అధ్యక్షులు టి.మద్దిలేటి తెలిపారు. ఈ సమావేశంలో భారత రాజ్యాంగం తీరు తెన్నులు అనే అంశంపై రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ ఆధార్ పీఎస్ఎన్ మూర్తి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భారత రాజ్యాంగం సామాజికంగా, ఆర్థికంగా, రాజకీ యంగా హక్కుల పరంగా, మానవీయ పరంగా గొప్ప తాత్వికతను కలిగి ఉన్నద ని తెలిపారు. మన రాజ్యాంగం ఎన్నో హక్కులను భారత పౌర సమాజానికి ఇచ్చిందని, అందులో ఫండమెంటల్ రైట్స్, కాన్స్టిట్యూషనల్ రైట్స్, లీగల్ రైట్స్, హ్యూమన్ రైట్స్‌తో పాటు గొప్ప ప్రియాంబుల్‌ను కలిగి, హక్కులనిచ్చిన గొప్ప రాజ్యాంగం మన భారత రాజ్యాంగమని కొనియాడారు. సెమినార్‌లో డాక్టర్ ఎస్.సిద్ధోజి రావు, డాక్టర్ పి.మల్లికార్జున్, చెన్నయ్య, గోవర్ధన్, భాస్కర్, వెంకటయ్య క్రాంతికుమార్, కురుమయ్య, ఆంజనేయులు, సురేష్ బాబు, శేఖర్, సాయిబాబు, చింత సత్తి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ మున్సిపాలిటీ నూతన ఛైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



కొల్లాపూర్ మున్సిపాలిటీ నూతన ఛైర్మన్‌గా 6వ వార్డు కౌన్సిలర్ మేకల రమ్య నాగరాజు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పెద్దకొత్తపల్లి మండలం కాంగ్రెస్ ముఖ్య నాయకులు కొల్లాపూర్ వెళ్లి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండలం జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య, సింగిల్ విండో ఛైర్మన్, మైసమ్మ ఛైర్మన్ శ్రీనివాస యాదవ్, మాజీ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర రెడ్డి, మండలం కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మాజీ ఎంపీటీసీ దండునరసింహ, పాత యాపట్ల మాజీ సర్పంచ్ రమేష్ రావు, పెద్దకొత్తపల్లి ఎంపీటీసీ శశికళ శివ శంకర్, వెన్నచెర్ల ఎంపీటీసీ రవి కుమార్, యాపట్ల మాజీ ఉపసర్పంచ్ మల్లయ్య, పెద్దకొత్తపల్లి మాజీ వార్డు సభ్యులు గడ్డి కోపుల ఎల్లయ్య, చిన్నకార్పముల కాంగ్రెస్ నాయకులు సలీం పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన సల్వాది రాముడు, సల్వాది చెన్నమ్మలు గత వారం రోజుల క్రింద బ్రతుకు దెరువుకు నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం కేంద్రంలోని కోళ్ల ఫారం నిర్మాణం కోసం వెళ్లిన కూలీలు సాయంత్రం గాలి బీభత్సానికి గోడ కూలి ఇద్దరూ మృతి చెందారు. ఇట్టి విషయాన్ని ముష్టిపల్లి గ్రామానికి చెందిన లింగస్వామి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వీనెపల్లి గణేష్ రావుకు తెలుపగా ఆయన వెంటనే స్పందించి రెండు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందించాల్సిందిగా గణేష్ రావు యువత బృందం సభ్యులకు తెలుపగా శుక్రవారం వారు బాధిత కుటుంబాల ఇండ్లకు వెళ్లి ఒక్కొక్కరికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆపద సమయంలో ఆదుకున్న గణేష్ రావుకు, గణేష్ రావు యువసేన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గణేష్ రావు యువసేన నాయకులు లింగస్వామి, విష్ణు, అప్పటి మల్లేష్, మూలకుంట శివ, పర్వతాలు, గుర్రాల శివ, అవుట కురుమూర్తి, తదితరులు ఉన్నారు.

మైనర్ వాహనం నడిపితే రూ.25వేలు జరిమానా..



కల్వకుర్తి : జూన్ 1 నుంచి దేశవ్యాప్తంగా రోడ్డు రవాణా శాఖకు సంబంధించిన కొత్త చట్టం అమలులోకి రానుంది. ఈ నేపథ్యంలోనే రేపటి నుంచి ఎవరైనా మైనర్ బాలుడు వాహనం నడిపితే రూ.25వేలు జరిమానా విధించడమే కాకుండా అతనికి 25ఏళ్లు వచ్చే వరకు లైసెన్స్ తీసుకోవడానికి అనర్హుడిగా ప్రకటిస్తారు. వాహన యజమాని డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తారు. అదేవిధంగా రోడ్లపై అతి వేగం గా వాహనాలు నడిపే వారికి ఇకపై వెయ్యి నుంచి రెండు వేల జరిమానా విధించ నున్నారు. ఇప్పటివరకు వేగంగా వెళ్లే కార్లకే జరిమానా విధించేవారు. ఇప్పుడు కొత్త చట్టం ప్రకారం అన్ని వాహనాలకు నిబంధనలు వర్తించనున్నాయి. మద్యం సేవించి అధిక వేగంతో వెళ్లి ఎంతోమంది ప్రమా దాల పాడిన పడి మృతి చెందుతున్నారు. ఇకపై నిబంధనలు ఉల్లంఘించే వారిపట్ల పోలీస్ శాఖ, రవాణా శాఖలో కఠినంగా వ్యవహరించనున్నాయి. అదేవిధంగా కొత్తగా లైసెన్స్ తీసుకునేవారు ఇకపై ఆర్టీఓ కార్యాలయాలకు వెళ్లే అవసరం లేదు. అనుమతి పొందిన డ్రైవింగ్ స్కూల్ యజమానులే లైసెన్స్ జారీ చేయనున్నారు. ఇప్పటివరకు మైనర్లు రోడ్లపై విచ్చలవిడిగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణం అయ్యేవారు.

జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నారా లేరా..?

- హోటళ్లలో విచ్చలవిడిగా కల్తీ ఆహారం
- మిగిలిన మటన్ చికెన్ మరుసటి రోజు వడ్డిస్తున్న వైనం
- మామూళ్ల మత్తులో ఫుడ్ సేఫ్టీ అధికారులు

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నారా లేరా అనే సందేహాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో పలు హోటల్ యజమానులు విచ్చలవిడిగా కల్తీ ఆహారాన్ని ప్రజలకు వడ్డిస్తున్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఈరోజు తెచ్చిన మటన్, చికెన్ మిగిలితే వాటిని ఫ్రిడ్జ్‌లో నిల్వ ఉంచి మరుసటి రోజు వడ్డిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ఎప్పటికీ అప్పుడు తనిఖీలు నిర్వహించాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారనే ఆరోపణలున్నాయి. ముఖ్యంగా కల్వకుర్తి పట్టణంలో రోజుకో కొత్త హోటల్ దర్శనమిస్తున్నాయి. హోటల్ వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని ఫుడ్ సేఫ్టీ అధికారులు మరిచిపోయారు. తమ వ్యాపారాన్ని పెంచుకునేందుకు రకరకాల ఆఫర్లతో ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. తప్ప హోటల్‌కు వచ్చే ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలనే ధ్యాస ఏమాత్రం లేదని పలువురు బహటంగా విమర్శలు చేస్తున్నారు. ఇటీవల ఉమ్మడి జిల్లాలోని షాద్‌నగర్ పట్టణంలో హోటల్‌లో ఆహారం తిన్న కుటుంబం తీవ్ర అస్వస్థకు గురై ఆస్పత్రిలో చేరారు. ఈ సంఘటన జిల్లాలో ఒక్క సారిగా కలక లం రేపింది. హోటల్‌లో కిచెన్ గదులు అపరిశుభ్రంగా ఉండడం వల్ల ఆహారం కల్తీ అవుతుందని, అదేవిధంగా వంటలలో క్వాలిటీ తక్కువగా ఉండే వస్తువులు వాడడం వల్ల ఆహారం తిన్న ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. నూనెతో పాటు, అల్లం, వెల్లుల్లి, మసాలాలు అన్ని నాసిరకమైనవి వాడుతూ డబ్బు సంపా దనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని విమర్శలున్నాయి. కల్వకుర్తి పట్టణం లో ఎలాంటి అనుమతులు లేకుండా రోజుకో హోటల్ పుట్టగొడుగుల మాదిరిగా పుట్టుకొస్తున్నాయి. ఇలాంటి వాటిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పా టు చేసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని పలువురు అభి ప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రతినిత్యం హోట ళ్లలో తనిఖీలు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.



కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

- కలెక్టర్ ఉదయ్ కుమార్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్



ఎన్నికల నిబంధనలను పక్కాగా పాటిస్తూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని నాగర్‌కర్నూల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ సూచించారు. నెలికొండ మార్కెట్ యార్డులో జూన్ 4న చేపట్టనున్న నాగర్‌కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ ఓట్ల లెక్కింపును పురస్కరించుకుని కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు, మైక్రో అబ్జర్వర్లకు శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 2వ విడత శిక్షణ తరగతులు నిర్వహించారు. కౌంటింగ్ నిర్వహణ సందర్భంగా పాటించాల్సిన నిబంధనలు, అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈవీఎంల ఓట్ల లెక్కింపు ఎలా చేయాలి, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపును ఎలా చేపట్టాలనే అంశాలపై సంబంధిత అధికారులు, సిబ్బందికి వేర్వేరుగా శిక్షణ అందించారు. పలువురు కౌంటింగ్ సిబ్బంది వ్యక్తపరిచిన సందేహాలను మాస్టర్ ట్రైనర్లు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూలు పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓట్ల లెక్కింపు పక్కాగా జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉదయం 6గంటలకు కౌంటింగ్ సిబ్బంది ఓట్ల లెక్కింపు కేంద్రం వద్దకు చేరుకోవాలని, రాండమైజేషన్ ద్వారా కేటాయించిన ఆ జాబితాను అనుసరిస్తూ వారికి ఆయా నియోజకవర్గాల వారీగా టేబుళ్లను కేటాయిస్తామన్నారు. ఓట్ల లెక్కింపు కోసం నాగర్‌కర్నూలు, అచ్చంపేట గద్వాల, వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 16టేబుళ్లు, కల్వకుర్తి, కొల్లాపూర్, అల్లంపూర్ నియోజకవర్గాలకు 14 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేస్తున్నామని, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్‌కు ప్రత్యేకంగా 14 టేబుల్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణ నోడల్ అధికారి డిప్యూటీ సీఎం గోపాల్ నాయక్, ఎల్‌డీఎం కౌశల్, కిషోర్ పాండే, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో అలుపెరుగని పోరాటం

- సీఐటీయూ రాష్ట్ర నాయకులు పుట్ట ఆంజనేయులు
- ఐక్య పోరాటాల ద్వారానే హక్కుల సాధన

నవతెలంగాణ-తెలకపల్లి



ప్రజా సమస్యల పరిష్కారంలో సీఐటీయూది అలుపెరుగని పోరాటం చేస్తున్నదని సీఐటీయూ రాష్ట్ర నాయకులు పుట్ట ఆంజనేయులు అన్నారు. శుక్ర వారం మండల కేంద్రంలోని యోగా భవనంలో రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు కొనసాగాయి. సీఐటీయూ విశిష్టత సీఐటీయూ నిర్మాణం సరళీకృత ఆర్థిక విధానాలు వివిధ రాజకీయ పార్టీల వైఖరిపై పలు అంశాలు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఐటీయూ 1970లో ఏర్పడిందని కార్మికు ల హక్కుల కోసం ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు సరళీకృత ఆర్థిక విధానాలపై అలుపెరగని పోరాటం చేసిందన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కార్మికుల హక్కులు కాలరాసే పని చేసింది తప్ప కార్మికుల మేలు కోరిన దాఖలాలు లేవన్నారు. దేశంలో ఉన్న కోటి మంది స్కీం వర్కర్లతో వెట్టి చాకిరి చేయిస్తూ వారికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వకుండా వారిని శ్రమ దోపిడీకి గురి చేస్తుందన్నారు. మోడీ పాలనలో కార్మికులకు నష్టం చేసే విధంగా 42 కార్మిక చట్టాలను కుదించి నాలుగు కోడ్లుగా విభజించి స్వాతంత్రం రాక ముందు నుంచి కార్మికులు అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి సాధించుకున్న సంఘం పెట్టుకునే హక్కు, 8గంటల పని దినాల స్థానంలో 12గంటలు పని విధానం, కాంట్రాక్టు విధానాన్ని చట్టబద్ధం చేయాలని, కార్మికులకు పనిభద్రత లేకుండా చేసే అనేక కుట్రలు మోడీ ప్రభుత్వం చేసిందన్నారు. రెండు రోజులపాటు జరిగిన రాజకీయ శిక్షణ తరగతుల్లో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు. జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు ఉపాధ్య క్షులు వర్ధం పర్వతాలు, సహాయ కార్యదర్శి పొదిలి రామయ్య, మల్లేష్, కోశాధికారి అశోక్, జిల్లా నాయకులు శివరాములు, దశరథం, జిల్లా నాయకులు లక్ష్మణ్, సీఐటీయూ నాయకులు విజయ గౌడ్, రామకృష్ణ, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చంద్రకళ, అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజన కార్మికులు, వివోఏ, గ్రామపంచాయతీ, మున్సిపల్, భవన నిర్మాణం, మిషన్ భగీరథ, హమాలీ సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులు అత్యంత ప్రమాదకరం

- జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా వెంకట్ దాస్

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ప్రాంగణంలో శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీనీ జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకట్ దాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తమ జీవితాలలో పొగాకు, పొగాకు ఉత్పత్తులు వాడొద్దని, మీతో పాటు మీ కుటుంబ సభ్యులు, మీ స్నేహితులు ఎప్పటికీ పొగాకు, ఇతర పొగాకు ఉత్పత్తులను పరిచయస్తులకు, ఎటువంటి పొగాకు ఉత్పత్తులు వదొద్దని సూచించాలన్నారు. అనంతరం వైద్య ఉద్యోగులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో ప్రతి ఒక్కరూ పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉంటూ మన చుట్టూ ఉన్న వారిని కూడా పొగాకు వాడకుండా పొగాకు ఉత్పత్తుల ద్వారా వచ్చే అనారోగ్య సమస్యలను వివరిస్తామని, పర్యావరణాన్ని పొగాకు ఉత్పత్తుల విని యోగం నుండి రక్షించుటకు ప్రయత్నిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డా.కృష్ణ మోహన్, స్థానిక మెడికల్ ఆఫీసర్ డా. నారాయణ స్వామి, డీపీఓ రేణయ్య, ఎపీడమాలజిస్ట్ డా.ప్రవళిక, ఆఫీస్ సూపరిం టెండెంట్ రమేష్, వైద్య అధికారులు విజయ్ కుమార్, ఆర్.కేశవులు, కుమార్, ప్రవీణ్, శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



బిజినేపల్లి : మండలంలోని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం గురించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక వైద్యాధికారులు డాక్టర్ మాధురి మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది ఎంపీహెచ్ ఓ బాదం రాజేశ్వర్, సీహెచ్ఓ లీలావతి, ఎంపీహెచ్ఎస్ సుజాత, సుకుమార్ రెడ్డి, నర్సింగ్ ఆఫీసర్స్, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుండి నేషనల్ లోకాదళ్ క్యాంపు

నవతెలంగాణ-బిజినేపల్లి

జూన్ 1 నుండి నాగర్‌కర్నూల్ కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు బిజినేపల్లి ఎస్సై నాగ శేఖర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి క్యాంప్‌లో చిన్న, చిన్న కేసులు భార్యాభర్తల కేసులు, భూతగాత కేసులు, రోడ్డు ఆక్సిడెంట్‌లో చిన్న, చిన్న గాయాలైన కేసులు, కొట్లాట కేసులు రాజీ పడినచో తక్షణమే కేసులు తీయబడును. కనుక ఇరువర్గా లు రాజీపడి శనివారం నుండి జూన్ 8 వరకు నిర్వహిస్తారని తెలిపారు. ఏమైనా అనుమానాలు ఉంటే కోర్టు కానిస్టేబుల్ నెంబర్ 9440170050 కు సంప్రదించాలన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి జైలు శిక్ష

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని నందివడ్డేమాన్ గ్రామానికి చెందిన వ్యక్తి ఈనెల 5న సాయంత్రం మ్యాతరి వెంకన్న అను వ్యక్తి తాగి తన మోటర్ సైకిల్ (టీఎస్ 31 డీ 3460)ను నడుపుకుంటు వస్తుండగా స్థానిక బిజినపల్లి ఎస్సై నాగ శేఖర్ రెడ్డి అతనికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించగా బేసిక్ లెవల్ 531ఎంజీ వచ్చింది. కావున సదరు వెంకన్నపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి శుక్రవారం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రమణయ్య ముందు హాజరుపరుచగా మేజిస్ట్రేట్ అతడికి రూ.2,100 జరిమానా, 2 రోజులు జైలు శిక్ష విధించగా అతడిని నాగర్‌కర్నూల్ జైల్‌కు పంపినట్లు ఎస్సై నాగ శేఖర్ రెడ్డి తెలిపారు.

కాకతీయ కళాతోరణం, చార్మినార్‌లను తొలగించొద్దు

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్

నవతెలంగాణ - తిమ్మాజిపేట



తెలంగాణ ప్రభుత్వ రాజముద్ర నుంచి కాకతీయుల కళాతోరణం, చార్మినార్‌లను తీసివేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం సరికాదని ఆ రెండు చిహ్నాలను అందులో ఉంచాలని మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయడం వదిలేసి ఇలాంటి చారిత్రాత్మక రాజముద్ర తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. గొప్ప చరిత్ర ఉన్న చిహ్నం కళాతోరణమని, ఒకప్పుడు వరంగల్ ప్రాంతాన్ని పాలించిన కాకతీయులు ఈ ప్రాంతం సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పాటును అందించించారనీ, ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన కాకతీయలకు గుర్తింపుగా కళాతోరణం నిలిచిందని, కాకతీ యుల పాలన వైభవాన్ని చాటిచెప్పే చిహ్నమన్నారు. అంతేకాక సుమారు 200 ఏండ్లు పాలించిన కాకతీయులు నిర్మించిన గొలుసుకట్టు చెరువులు, చారిత్రక కట్టడాలు, దేవాలయాల ఘన చరిత్ర, పాలన వైభవం అంతా కళాతోరణంలో పూస గుచ్చినట్లుగా ఉన్నదని వారు పేర్కొన్నారు.

ఆశా వర్కర్లకు పరీక్ష విధానం రద్దు చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ-కందనూలు



తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్లు గత 20ఏండ్ల నుంచి పనిచేస్తున్నారు. ప్రారంభం నుండి ఇప్పటివరకు అనేక రకాల ట్రైనింగులు పొందారు. అందులో భాగంగా రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్‌లైన్ చేయడం, బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారు. వీటితోపాటు గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలు, ఇతర ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ దేశాన్ని పట్టిపీడించిన కరోనా మహమ్మారి నుంచి ప్రజలను కంటికి రెప్పలా కాపాడిన ఆశ వర్కర్లు కీలకపాత్ర పోషించారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలను కాపాడిన అనేకమంది ఆశా వర్కర్లు చనిపోతే వారికి కేంద్ర ప్రభుత్వం కనీసం ఎక్స్‌గ్రేషియా కూడా చెల్లించలేదన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్ఓ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు అవార్డు అందించారు. ఇంత సేవ చేసిన ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకుండా వారి సీనియార్టీని ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా పరీక్షలు పెట్టడం దుర్మార్గమన్నారు. కావున ప్రభుత్వం తీసుకున్న దుర్మార్గమైన చర్య పరీక్ష రాసిన వెంటనే రద్దు చేయాలని, ఎన్నికల రేమినేషన్ వెంటనే చెల్లించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల రామయ్య, జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, సువర్ణ, పార్వత మ్మ గౌరమ్మ, నిర్మల, జ్యోతి, వకులా దేవి, మాణిక్యమ్మ పద్మ, బంగారమ్మ ఉన్నారు.

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఉప్పునుంతల

ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ఉద్యోగం పొందిన నాటి నుండి పదవి విరమణ అనేది తప్పనిసరిగా ఉంటుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మండలంలో ఎంపీడీవోగా విధులు నిర్వహించిన లక్ష్మణరావు పదవి విరమణ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో కొత్త యశోద ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత 8ఏళ్లుగా ఉప్పునుంతల మండల ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వహించి అందరితో కలిసి మెలసి ఉండి సాటి అధికారుల, ప్రజాప్రతినిధుల మన్ననలు పొందటమే కాకుండా ఉత్తమ ఎంపీడీఓగా అవార్డు పొందారని ప్రశంసించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ 8ఏళ్ల నా సర్వీసులో మండల ప్రజలు, తోటి అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తి సహకారం అందించి సహకరించారని అందుకుగాను వారికి కృతజ్ఞతలు తెలిపి భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలు ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ తిప్పర్తి అరుణ నర్సింహారెడ్డి, జడ్పీటీసీ అనంత ప్రతాప్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మెన్ సత్తు భూపాల్ రావు, నాయకులు కట్ట అనంతరెడ్డి, నర్సింహారెడ్డి, తహశీల్దార్ శ్రీకాంత్, ఎస్ఐ లెనిన్, బల్మూర్ తహసిల్దార్ శైలేంద్ర కుమార్, అచ్చంపేట, బాల్మూర్, వంగూర్, లింగాల మండలాల ఎంపీడీఓలు, ఎంపీడీఓ ఆఫీస్ స్టాఫ్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, రేషన్ డీలర్లు ఉన్నారు.

నూతన చైర్ పర్సన్‌కి స్వాగతం పలుకుతున్న సమస్యలు

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఈనెల మే 31న జరిగిన ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పట్టణ 6వ వార్డు కౌన్సిలర్ మేకల 'రమ్య నాగరాజు' ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇదిలా ఉండగా ఎన్నో ఆశలతో, ఆకాంక్షలతో పుర పీఠాన్ని కైవసం చేసుకున్న నూతన చైర్ పర్సన్‌కు పట్టణంలో సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. అయితే కొల్లాపూర్ పట్టణంలో విచ్చలవిడిగా అక్రమ కట్టడాలు, ప్రభుత్వ భూముల కబ్జాలు, అదేవిధంగా షాపింగ్ కాంప్లెక్స్ టెండర్లు పిలిచి వాటిని వినియోగంలోకి గత పాలకవర్గం తీసుకు రాలేకపోయింది. ఫలితంగా మున్సిపాలిటీకి ఆదాయం గణనీయంగా పడిపోయింది. కాబట్టి నూతన పాలకవర్గం ఏ విధంగా ఈ సమస్యలను పరిష్కరిస్తుందో వేచి చూడాల్సిందే. అదేవిధంగా మున్సిపాలిటీ కార్మికులకు చాలీచాలని జీతాలు, అరకొర వసతులతో ఈదుకొస్తున్న మున్సిపాలిటీ. అయితే పట్టణంలో కొన్ని వార్డులలో తాగు నీటి సమస్య, సైడ్ డ్రైనేజీ గాని విద్యుత్ స్తంభాలు గాని సరిగ్గా లేక ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యలపైన నూతన చైర్ పర్సన్ దృష్టి సారించి సత్వరంగా పరిష్కరించి ప్రజా పరిపాలన ప్రజలకు అందుబాటులో తేవాలని పురపాలక ప్రజలు ఆశిస్తూ ఉన్నారు.



విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు విత్తనాల కొనుగోలు పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి మజీద్ మాట్లాడుతూ రైతులు పొలాల భూసారాన్ని బట్టి పొలాలలోవిత్తనాలు ఎంపిక చేసుకొని విత్తనాలను కొనుగోలు చేసి పంటలు వేయాలని ఆయన రైతులకు సూచించారు. అదేవిధంగా విత్తనాలు కొన్న తర్వాత తప్పకుండా డీలర్ల దగ్గర బిల్లును తీసుకొని కోతలు అయ్యే వరకు ఆ బిల్లులను జాగ్రత్తగా ఉంచుకోవాలని ఆయన రైతులకు సూచించారు . అలాగే విత్తనాలు వర్షం పడ్డ తర్వాత భూమి బాగా తడిసిన తర్వాత విత్తుకోవాలని వర్షం పడక ముందు ఎవరు కూడా విత్తుకోకూడదని, తక్కువ వర్షం పడిన వెంటనే విత్తనాలను భూమిలో విత్తుకోవడం వల్ల విత్తనాలు మొలకెత్తకుండా నష్టం జరుగుతుంది ఆయన రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ముజీబ్ మరియు రైతులు పాల్గొన్నారు.

ముగిసిన నెట్‌బాల్ వేసవి శిక్షణ శిబిరం

నవ తెలంగాణ - ధన్వాడ



మే 1 నుంచి 31 వరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (రాష్ట్ర క్రీడా ప్రతిపాదిక సంస్థ)వారి ఆదేశాల మేరకు.. జిల్లా యువజన, క్రీడల అధికారి శెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో 31 రోజులుగా నిర్వహించిన వేసవి నెట్ బాల్ శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. వీరికి ప్రతిరోజు ఉదయం, సాయంత్రం కోచ్ డా. రామ్మోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో తర్ఫీదు ఇచ్చారు. వీరికి ప్రవీణ్‌రెడ్డి బీజేవైఎం క్రీడా దుస్తులు అందించారు. ఈ ముగింపు కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ భోగం బాలయ్య యోగ మాస్టర్ కెంచ శ్రీహరి శ్రీనివాస్ శేఖర్ హనుమంతు, ఈ శిక్షణలో ధన్వాడ మండలంలోని 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

సకాలంలో యూనిఫామ్ అందించండి

- డీఆర్‌డీఏ రాజేశ్వరి

నవతెలంగాణ - ఊట్కూర్



స్కూల్ యూనిఫామ్ సకాలంలో అందించాలని డీఆర్‌డీఏ రాజేశ్వరి అన్నారు. శుక్రవారం మండలంలోని బిజ్వా ర్ గ్రామంలోని స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ సెంటర్‌ను డీఆర్ డీ ఏ రాజేశ్వరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కూల్ యూనిఫామ్ సరైన సైజుల లో తయారు చేయాలని సూచించారు. జూన్ 5వ తేదీ లోపు స్కూల్ యూనిఫామ్ అందించాలని సూచించారు . సెంటర్‌లో తయారుచేసిన యూనిఫామ్‌లను ఆమె పరిశీలించారు. సెంటర్‌లో అదనంగా యూనిఫామ్ కుట్టేవారిని నియమించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం నిర్మలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఎరువులు, విత్తనాలు : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

2024సంవత్సరం వానాకాలంకు సంబంధించి రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, జిల్లాకు జీలుగ విత్తనాలు 1700 క్వింటాళ్లు కేటాయించినట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆగ్రో రైతు సేవా కేంద్రాలు (ఏఆర్ఎస్) పీ.ఏ.సీ.ఎస్. ల ద్వారా 31-05-2024 వరకు 999.60 క్వింటాళ్ల విత్తనాలు 60 శాతం సబ్సిడీపై (55,77,768 రు. సబ్సిడీ) 1,776 మంది రైతులకు ఇప్పటివరకు సరఫరా చేయడం జరిగిందని అన్నారు. మిగిలిన 700.4 క్వింటాళ్ల విత్తనాలు వచ్చే వారం లోపల రైతులకు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో వర్షాలు కొంతమేర పడినప్పటికి ఇంకా పూర్తిస్తాయిలో నేల ఉష్ణోగ్రతలు తగ్గ లేదని, నేల ఉష్ణోగ్రతలు 35శాతం పైబడే ఉన్నాయని తెలిపారు. జీలుగ విత్తనాలు వేయడానికి నేల ఉష్ణోగ్రతలు 35సీ కన్నా తగ్గ వలసి ఉన్నదని, రైతులు తొందర పడకుండా నేల ఉష్ణోగ్రతలు తగ్గిన తర్వాతనే విత్తుకోవాలన్నారు. లేనిచో జీలుగ మొలక శాతం తగ్గుతుందని, తద్వారా రైతులు నష్ట పోవాల్సి వస్తుందన్నారు. జిల్లాలో రాబోయే వానాకాలం 2024లో 1,85,000 ఎకరాలలో పత్తి పంట సాగవుతుందన్న అంచనాలతో 3,70,000 ప్రత్తి విత్తన ప్యాకెట్లు అవసరం కాగా జిల్లాలో ఇప్పటికే 3,82,741 ప్యాకెట్లు 245 విత్తన దుకాణాలలో రైతులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఇప్పటికీ రైతులు 1,31,355 ప్రత్తి ప్యాకెట్లు కొనుగోలు చేశారని. ఇంకనూ జిల్లాలో 2,51,386 ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అన్నీ ప్రత్తి హైబ్రీడ్ రకాలు నారాయణపేట జిల్లా నేలలకు అనుకూలమైనవి ,జీఏసీ సిఫారసు చేయబడి, బీ.జీ.-2 సాంకేతికతతో రూపొందించబడ్డ విత్తనాలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. దాదాపుగా అన్నీ రకాల ప్రత్తి హైబ్రీడ్ ల దిగుబడి ఇంచుమించుగా ఒకేలా ఉంటుందన్నారు. తేలికపాటి నేలలో 50 మీ.మీ., బరువు నేలల్లో 70 మీ.మీ. వర్షపాతం పడి నమోదైనప్పుడే రైతులు విత్తనాలు విత్తుకోవలసి ఉందని, లేనిచో సరిగా మొలకెత్తక తద్వారా రైతులు ఆర్థికంగా నష్టపోవలసి వస్తుందన్నారు. విత్తన కొనుగోలులో రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల నుంచి తగిన రశీదును పొంది మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. పంట వేసిన తర్వాత విత్తన సంచులను, బిల్లులను పంటకాలం పూర్తయ్యేవరకు జాగ్రత్తగా ఉంచుకోవాలనీ, లూజు విత్తనాలు, ప్యాకింగ్ లేనివి రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయరాదని సూచించారు. నాసిరకం విత్తనాల అమ్మకపు సమాచారం ఉన్నచో సంబందిత వ్యవసాయ అధికారికి తెలియజేసి అక్రమ నాసిరకం విత్తనాల విక్రయదారులను పట్టించడంలో తగిన సహకారం తప్పక అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో నాసిరకం విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో తహసీల్దార్ ఎస్ఐ, వ్యవసాయ అధికారి తో ఏర్పాటు టాస్క్ ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఎవరైనా నాసిరకం విత్తనాలు, లూజ్ విత్తనాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే పీ.డీ యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే నాసిరకం, లూజ్ విత్తనాల విక్రయానికి సంబంధించి జిల్లాలో 5 కేసులు నమోదు చేశామని,1000 కిలోల లూజ్ విత్తనాలు పట్టుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, డీపీఆర్ఓ ఎం.ఏ. రషీద్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు, విత్తనాలు ..

కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

- కలెక్టర్ కోయ శ్రీహర్ష



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లాలో ఎరువులు, విత్తనాలు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ కోయ శ్రీ హర్ష హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి ఎరువులు విత్తనాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 245 విత్తన డీలర్ల దగ్గర ఉన్న విత్తన వివరాలను తనిఖీ చేయాలన్నారు. గోడౌన్లను తనిఖీ చేయాలని మండల డీలర్లతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. తాసిల్దారులు స్టాక్ తనిఖీ చేయాలని పిఏసిఎస్ లలో ఎక్కువగా ఎరువులు విత్తనాలు ఉన్నందున తనిఖీ చేయాలన్నారు. ఆన్లైన్ తనిఖీ చేయాలని ఏఈవోలు మెసేజ్ ల ద్వారా సమాచారం అందించాలన్నారు. ఎరువులు యూరియా డి ఏ పి 30 శాతం అదనంగా స్టాక్ ఉందని తెలిపారు. విత్తన డీలర్ల ఆన్ లైన్ లావాదేవీలను తనిఖీ చేయాలన్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ ఎరువులు విత్తనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని, ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. టాస్క్ ఫోర్స్ మండల కమిటీ ఆధ్వర్యంలో సేల్స్ పాయింట్లు తనిఖీ చేయాలన్నారు. 28 లొకేషన్ లో తనిఖీ చేయాలని, ఎస్హెచ్ఓ ఆర్థరైజ్ డీలర్లను తనిఖీ చేయాలన్నారు. ఇల్లీగల్‌గా విక్రయించకుండా వారి రికార్డులు తనిఖీ చేయాలన్నారు. మండల అధికారులతో సహకారం తీసుకుని ఎరువులు, విత్తనాల దుకాణలను తనిఖీ చేయాలన్నారు. ఏవైనా తేడాలు వస్తే అట్టి దుకాణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అశోక్ కుమార్, ఆర్డీవో మధుమోహన్, డీఎస్పీ, సీఐలు, తహసీల్దారులు, ఎస్ఐలు, అధికారులు, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పనులను త్వరగా పూర్తిచేయాలి : కలెక్టర్



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండలంలోని ఇబ్రహీంపట్నం , మరికల్ జెడ్ పీ హెచ్ ఎస్ ఉర్దూ మీడియం , అమ్మ ఆదర్శ పాఠశాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కనీస మౌలిక వసతులకు సంబం ధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇబ్రహీంపట్నం పాఠశాలను అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టిన పనులను పరిశీలించారు. కరెంటు, బాత్రూం, వాటర్ నల్లాలు, కాంపౌండ్ వాల్, మౌలిక వసతులు, మరికల్ ఉర్దూ మీడియం లో డోర్స్, రిపేర్ పనులను జూన్ 8 తారీఖు వరకు పనులు పూర్తి చేయాలన్నారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంబడి ఆ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తులు సిద్ధం చేయాలి..

మరికల్ మండలంలో శుక్రవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాలలను తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలను , విద్యార్థులను తగిన విధంగా తీర్చిదిద్దాలన్నారు. పాఠశాలల ప్రారంభం నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అనంతరం విద్యార్థుల ఏకరూపదుస్తుల తయారీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పాఠశాల ప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవ ర్యాలీ

నవతెలంగాణ - నారాయణపేట



ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం డీఎంహెచ్వో డాక్టర్ కే. సౌభాగ్యలక్ష్మి జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం వద్ద జెండా ఊపీ ర్యాలీ ప్రారంభించారు. ఆర్డీవో కార్యాలయం నుంచి పాత బస్టాండ్ , వీర సావర్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డీఎంహెచ్ఓ మాట్లాడుతూ పొగాకు, గుట్కా ఉత్పత్తులను మనం వాడడం వలన ప్రాణ హాని ఉందని , దాని నుంచి ఎన్నో రకాల వ్యాధులు క్యాన్సర్ వ్యాధి, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. వీటిని వాడరాదని తెలిపారు. దీన్ని ప్రభావం పిల్లలపైన విద్యార్థుల పైన ఎక్కువగా ఉంటుందని, వీటి అమ్మకాలు జరిగితే కోట యాక్ట్ 23 ప్రకారం చట్టరీత్య చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రతి ఆశా కార్యకర్త పొగాకు వాడడం వలన ఎన్నో వ్యాధులు సంభవిస్తావని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. పొగాకు రహిత సమాజంగా నిర్మిద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శైలజ, పీఓ లు డాక్టర్ రాఘవేందర్, డాక్టర్ నరసింహారావు సగరి , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలాజీ, అశోక్ కుమార్, విజయ్ కుమార్, గోవిందు రాజు మరియు సూపర్వైజర్లు ఏఎస్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

చిహ్నం తొలగింపు నిర్ణయం సరికాదు..

- తెలంగాణ విద్యావంతుల వేదిక

ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్

నవ తెలంగాణ - ఊట్కూర్

కాకతీయ కళాతోరణం, చార్మినార్ వంటి రాజరిక చిహ్నాలకుతావు లేదని రాష్ట్ర ప్రభు త్వం అనడం సరైనది కాదని తెలం గాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ప్రజల సమ్మతి పొందిన ఏ రాజ వం శాన్ని అయినా మనం చిహ్నంగా తీసుకోవచ్చని అది అసలు కారణమే కా దన్నారు. పాలనలో మార్పు కావాలనే నినాదంతో ప్రజలను నమ్మించి అధికా రంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలనలో కాకుండా రాష్ట్ర చిహ్నం,గేయం, తెలంగాణ తల్లి విగ్రహం మార్చడంలో తమ మార్పును చూపిస్తుండడంతో తెలంగాణ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు ఎప్పుడు ప్రజల ఆమోద యోగ్యంగా ఉండాలే తప్ప ప్రజా వ్యతి రేకంగా ఉండకూడదన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాజముద్రను అంతగా మార్చాలనుకుంటే తెలంగాణ సాంస్కృతిక చిహ్నాలైన కాకతీయ కళాతోరణంను ఒకవైపు, చార్మినార్ చిత్రాన్ని ఒకవైపు కొనసాగిస్తూ మధ్యలో అమరవీరుల స్థూపంను ఉంచిన లోగోను రాజముద్రగ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఎస్పీ యోగేష్ గౌతం అన్నారు.పదవీ విరమణ పొందిన వారికి ఎలాంటి సమస్యలు తలెత్తిన పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. నారాయణపేట జిల్లాలో కమ్యూనికేషన్ విభాగంలో పనిచేస్తున్న ఇన్స్పెక్టర్ గురు రాజారావు శుక్రవారం పదవీ విరమణ చేసిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన పదవీ విరమణ కార్యక్రమంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ హాజరై పదవీ విరమణ పొందిన రాజారావు భార్య మనీషాను ఎస్పీ, పోలీస్ అధికారులు ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. పోలీస్ శాఖలోని కమ్యూనికేషన్ విభాగంలో 1984 బ్యాచ్ కమ్యూనికేషన్ కానిస్టేబుల్‌గా సెలెక్ట్ అయిన గురు రాజారావు గత 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని, హెడ్ కానిస్టేబుల్ గా, ఏ.ఎస్.ఐగా, ఎస్.ఐగా, సీఐగా పదోన్నతి పొంది శుక్రవారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్మా ట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వర్తించి, ఎలాంటి రిమార్క్ లేకుండా పదవి విరమణ చేయడం గొప్ప విషయం అని అన్నారు. ప్రజా రక్షణ కోసం తమ ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయక పోలీసులు పనిచేస్తారని ఎస్పీ అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పక ఉంటుందని ఇన్స్పెక్టర్ గురురాజా రావు పోలీస్ శాఖకు చేసిన సేవలు ఎంతో అభినంద నీయ మన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా రిటైర్డ్ పోలీసు ఉద్యోగులకు ఎలాంటి అవసరం వచ్చినా, పోలీసు శాఖ సహాయ సహకారాలు ఉంటాయని ఎస్పీ భరోసా ఇచ్చారు. పదవీ విరమణ పొందుతున్న సీఐ కి ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ శాఖలో పని చేసి పదవీ విరమణ పొంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఆకాం క్షించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్ర త్తలను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హూల్ హక్, డీఎస్పీ ఎస్. లింగయ్య, సీఐ లు శివ శంకర్, చంద్ర శేఖర్, రాజేందర్,సోమ, రమ్ లాల్, కమ్యూనికేషన్ ఎస్సై నవీన్, సిబ్బంది అమ్రేష్, గోపాల్, స్వామి, శ్రీను, ఎస్ఐలు, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆశలకు పరీక్ష నిర్వహించే ..

ఆలోచనలను విరమించుకోవాలి

- జిల్లా గౌరవ అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి



నవ తెలంగాణ - నారాయణపేట

ఆశలకు పరీక్ష నిర్వహించే ఆలోచనలను ప్రభుత్వం విరమించుకోవాలని ఆశా వర్కర్ల జిల్లా గౌరవ అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి అన్నారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఆశాలు ఎదుర్కొంటున్న సమస్యలపై శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ ,డిఎంహెచ్ఓ కార్యాలయాలలో అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏళ్లుగా ఆశా వర్కర్లు గ్రామాల్లో, పట్టణాల్లో గర్భిణులకు, పిల్లలకు అనేక సేవలందిస్తూ, ప్రభుత్వం నిర్వహించే వ్యాక్సిన్ కార్యక్రమం, టీబీ సర్వే, లెప్రసి సర్వే, బీఎల్ఓ డ్యూటీలు తదితర అనేక పనులు చేస్తూ కనీస వేతనానికి నోచుకోకుండా పనిచేస్తున్నారన్నారు. పనికి తగ్గ పారితోషకం అంటూ చేస్తున్న అన్ని పనులకు పారితోషకం ఇవ్వకుండా ఆశాలను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని అన్నారు. ఆశాలను ఇబ్బందులకు గురి చేసే పరీక్ష విధానాన్ని ఉపసంహరించుకోవాలని, ఆశల పెండింగ్ బిల్లులన్నిటిని వెంటనే చెల్లించాలని, పని బారం తగ్గించాలని, ఫిక్స్ వేతనం అమలు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎం. బాలమణి, యూనియన్ నాయకులు శ్రీదేవి, అనురాధ, శశికళ, మంజుల, నిర్మల, నరసింగమ్మ, భాగ్యమ్మ, సాబేర మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో పద్మశాలీలు రాణించాలి

- రాష్ట్ర అధ్యక్షుడు కే.మురళి



నవతెలంగాణ - నారాయణపేట

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని తెలంగాణ పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి అన్నారు. రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో 33 జిల్లాల పర్యటనలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని మార్కండేయ స్వామి ఆలయంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నారాయణ పేట జిల్లాలో పద్మశాలు, చేనేత కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కే. మురళి మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా సామాజికంగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పద్మశాలీలు రాజాధికారం దిశ గా అడుగులు వేయాలని కోరారు. సేవా భావం పెంపొం దించుకొని తోటి పద్మశాలీలను ఆదుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. పద్మశాలి విద్యార్థులకు చేయుత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలు ఎక్కువ స్థానాలలో పోటీలు చేసి గెలవాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయిలో సంఘం కమిటీలను బలోపేతం చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడో ఒక మూల చేనేత కార్మికుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల ప్రవేశపెట్టిన పథకాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం చేనేత కార్మికులకు అందుతున్న సంక్షేమ పథకాలు సరిగ్గా అమలు కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకు ముందు మాజీ జిల్లా అధ్యక్షులు తాటి నరసప్ప మృతికి సంతాపంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కేంచ ఉదయ భాను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రరావు, నాయకులు అంబటి శ్రీనివాస్, క్యాతన్ రఘు, ఆడం సత్యనా రాయణ, భీ. శివాజీ, జ న్ను ఆంజనేయులు, రామ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు హోటల్ దగ్ధం

- రూ. 3.50లక్షల ఆస్తీనష్టం

నవ తెలంగాణ - నర్వ





నర్వ మండల కేంద్రంలో గురువారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాదవశాత్తు ఓ హోటల్‌లో మంటలు చెలరేగి వస్తూవులు కాలిపోయి కుటుంబం ఉపాధి కోల్పోయింది. ఈ ఘటన నర్వ మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంక్‌కు ఎదురుగా గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. లంకాల గ్రామానికి చెందిన అనిల్ రేకుల షెడ్డులో హోటల్ ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. గురువారం రాత్రి పనులు ముగించుకుని తన ఇంట్లో కుటుంబంతో కలిసి నిద్రిస్తుండగా హోటల్‌లో మంటలు ఉవ్వెత్తున చెలరేగాయి. చుట్టూ పొగలు వ్యాపించడంతో సమీప ఇళ్ల ప్రజలు బయటకు వచ్చి అనిల్‌ను అప్రమత్తం చేసి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. ఈ లోగా అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అగ్నిమాపక అధికారి జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. ఫ్రిజ్‌లు, టేబుల్స్‌తో పాటు తదితర వస్తువులు కాలి బూడిదయ్యాయి. దీంతో దాదాపు రూ. మూడు లక్షల యాభై వేల దాకా ఆస్తినష్టం వాటిల్లినట్టు బాధితుడు అనిల్ తెలిపారు. ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని అనిల్ కుటుంబ సభ్యులు కోరారు.

ఆర్థికసాయం అందజేత..

హోటల్ కాలిపోయి జీవనాదారాన్ని కోల్పోయిన అనిల్‌కి పలువురు ఆర్థిక సహాయం అందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం. రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ దండు అయ్యప్ప, శ్రీకాంత్ రెడ్డితో పాటు అనిల్ స్నేహితుడు లక్కర్‌దొడ్డి నరేష్‌లు ఒక్కొక్కరూ రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇంకా తమతో పాటు కలిసి చదువుకున్న మిత్రులు మిగితా వారు కూడా ముందుకు వచ్చి సహాయం అందించి ఆర్థికంగా అనిల్‌ను ఆదుకునేందుకు కృషి చేస్తామని నరేష్ తెలిపారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

- జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్



నవతెలంగాణ - మరికల్

డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ సూచించారు. శుక్రవారం మరికల్ మండలకేంద్రంలో విత్తన డీలర్ల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి పరిశీలించారు. విత్తన స్టాక్ రిజిస్టర్లు, విత్తన కొనుగోలు, అమ్మకాల, బిల్లు బుక్‌లు తనిఖీ చేశారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధి కారి మాట్లాడుతూ రైతులు లూజ్ విత్తనాలు కొను గోలు చేయవద్దని అన్నారు. అధికృత డీలర్ల దగ్గరనే విత్తన ప్యాకెట్లు కొనుగోలు చేయాలని, డీలర్లు రైతులకు విత్తన రసీదు, విత్తన రిజిస్ట్రేషన్ ఇవ్వాల న్నారు. వ్యవసాయ శాఖ నుంచి పంపిన పట్టికను బోర్డుపై ఉంచాలన్నారు. రోజు వాడే అప్డేట్ డీలర్ల బోర్డుపై ఉంచాలని సూచించారు. విత్తన కొనుగోలు పై రైతులకు గ్రామపంచాయతీ పరిధిలో సలహాలు, సూచనలు అందించాలని సూచించారు. కొనుగోలు పై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రస్తుత వానాకాలం పంటల సాగుకు అవసరమైన విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు సరైన అవగాహన కలిగి ఉండాలని, తద్వారా భవిష్యత్తులో జరిగే పంట నష్టాలకు తగిన పరిహారాన్ని పొందవచ్చన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయా లన్నారు. బిజి-3 పేరుతో చలామణి అవుతున్న హెచ్‌టీ పత్తి విత్తనాలకు జి ఈ ఏ సీ అనుమతి లేనందున ఈ రకం విత్తనాలను కొనడం, అమ్మడం సాగు చేయడం నేరం అన్నారు. నిర్ణీత ఫార్మాట్ లో ఉన్న బిల్లు (రసీదు) అనగా దుకాణదారుని అడ్రస్ పేరు సీడ్ లైసెన్స్ నంబరు జిఎస్టి నంబరు తది తరవి ఉన్న రసీదును మాత్రమే రసీదుగా ఇవ్వాలని సూచించారు. కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలి 6) రసీదు పై విత్తన కంపెనీ పేరు విత్తన రకంపేరు, లాట్ నెంబరు,గడువు తేదీ మరియు డీలర్ సంతకము తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి. లూజుగా ఉన్న సంచులు మరియు పగిలిన పాకెట్లు డబ్బాల్లో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదు.గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనరాదని, కొను గోలు చేసిన విత్తన ప్యాకెట్ సంచి డబ్బాలపై సీలు ఉందా లేదా అని సరిచూసుకోవాలన్నారు. విత్తన పాకెట్లపై ముద్రించిన సమాచారాన్ని బిల్లులో ఉన్న వివరాలతో సరిచూసుకోవాలన్నారు. బీటీ కాటన్ విత్తన ప్యాకెట్లపై జి ఈ ఏసీ అప్రూవల్ నెంబర్ తేదీ సదరన్ జోన్ అనగా తెలంగాణ రాష్ట్రంలో సాగు చేయుటకు అనువైనదో కాదో విత్తన పాకెట్ పై ఉన్న సమాచారంలో సరి చూసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్ను బిల్లును పంట కాలం పూర్తయ్యేవరకు భద్రంగా దాచుకోవడం తద్వారా జన్యు స్వచ్ఛత లోపాల వల్ల లేదా మొలక శాతం తక్కువైనప్పుడు తగిన పరిహారం కోరే హక్కు రైతుకు ఉంటుందని పేర్కొన్నారు. ఆయన వెంబడి మండల ఏవో శివకుమార్, పరశురాం తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం : ఎస్పీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బాధిత కుటుంబాలను శాఖ పరంగా ఆదుకుంటామని ఎస్పీ రీతిరాజ్ అన్నారు. శుక్రవారం మరణించిన ఏ ఆర్ ఎస్సై కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కును ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జొగుళాంబ జిల్లా పరిధిలో పోలీస్ సాయుద దళ కార్యాలయం లో పని చేస్తూ ఈ సంవత్సరం జనవరి నెలలో అనారోగ్యం చేత మరణించిన ఏఆర్ఎస్ఐ సురేష్ బాబు కుటుంబ సభ్యులకు రూ.8లక్షల భద్రత ఎక్స్ గ్రేసియ చెక్కును అందించారు. పెన్షన్, తదితర ప్రయోజనాలను త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకుంటామని, వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ నాగేంద్ర, సురేష్ బాబు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నాసిరకం పత్తి విత్తనాల పట్టివేత



నవతెలంగాణ - ఉండవల్లి

44వ జాతీయ రహదారి మీదుగా నాసిరకం పత్తి విత్తనాలు వ్యవసాయ అధికారులు పోలీస్ శాఖ తనిఖీల్లో భాగంగా నకిలీ పత్తి విత్తనాలు పట్టుబడినట్లు వ్యవసాయ అధికారి సురేఖ తెలిపారు. 18 క్వింటాళ్ల పత్తి విత్తనాలు దాదాపు తొమ్మిది లక్షలు విలువ చేసే పత్తి విత్తనాలు సంచుల్లో నింపుకొని బులోరా వాహనం ద్వారా తరలిస్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున తరలిస్తుండగా సమాచారం మేరకు.. అధికారులు పోలీస్ శాఖ ఆచూకీ తెలుసుకొని తనిఖీల్లో భాగంగా పట్టుబడినట్లు పేర్కొన్నారు. విచారణ నిమిత్తం డ్రైవర్ కోటేశ్వరరావు పేరు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. నంద్యాల నుంచి ఆర్మూరుకు తరలిస్తున్నట్లు వారు విచారణలో వెల్లడించారు. నకిలీ విత్తనాలను పోలీస్ స్టేషన్ ఉండవల్లికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పట్టుబడిన విత్తనాలను సీజ్ చేసి నివేదిక ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందని వ్యవసాయ అధికారి తెలిపారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

- అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి గద్వాల ఖ్యాతిని దేశవ్యాప్తంగా ఇనుమడింప జేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం గద్వాల ఇండోర్ మైదానంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నెలరోజుల పాటు నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ క్రీడలతో శరీర దృఢత్వంతో పాటు ఆరోగ్యంగా ఉండవ చ్చని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో 10 కేంద్రాల్లో ఈ శిబిరం ద్వారా 650 మంది ఔత్సాహిక క్రీడాకారులకు వివిధ క్రీడల్లో శిక్షణ ఇవ్వడంతో వారు నిరంతరం సాధన చేస్తూ వివిధ టోర్నమెంట్‌లలో పాల్గొని ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. కబడ్డీ, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్‌లలో ఇప్పటికే పలువురు జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిం చారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని క్రీడాకారులు ముందుకువెళ్లాలని పిలుపు నిచ్చారు. ఆయా క్రీడల్లో శిక్షణను ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం వివిధక్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి బీఎస్ ఆనంద్, ఎస్.జీ.ఎఫ్ జిల్లా కార్యదర్శి జితేందర్, శిక్షకులు కృష్ణయ్య, నరసింహారాజు, శ్రీహరి, విజయ్, రజనీకాంత్, సతీష్ పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులు ప్రాణానికి హానికరం

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ శశికళ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పొగాకు ఉత్పత్తులు ప్రాణానికి హానికరమని జిల్లా వైద్యాధిక శాఖ అధికారిణి డాక్టర్ శశికళ అన్నారు. శుక్రవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినో త్సవం సందర్భంగా ర్యాలీని ప్రారం భించి మాట్లాడారు. పొగాకు సంబం ధించిన ఉత్పత్తులు ప్రాణానికి హానిక రమని క్యాన్సర్లకు దారితీ స్తాయని అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం మే 31 నుంచి ప్రారంభమయ్యే ఒక సంవత్సరం ప్రచారం. పొగాకు వినియోగదారులను పొగాకు వినియోగించకుండా నిరుత్సా హపరచడం, ప్రభుత్వాలు, సంఘాలు, సమూహాలు, వ్యక్తుల సమస్యపై తెలుసుకుని తగిన చర్యలు తీసుకునేలా ప్రోత్సహించడం ఈ దినోత్సవం లక్ష్యం అని అన్నారు. ప్రతి సంవత్సరం, మేము వివిధ థీమ్‌తో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని జరుపు కుంటామని తెలిపారు. పొగాకు వ్యతిరేక దినోత్సవానికి సీహెచ్ఓ రామకృష్ణ, జిల్లాప్రోగ్రాం కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్ మక్బుద్, డీపీహెచ్ ఎన్ఓ వరలక్ష్మి, సీసీ వెంకటేష్, సబ్ యూనిట్ ఆఫీసర్ శివన్న, డీపీఎల్ఎం నరేంద్రబాబు, హెల్త్ సూపర్వైజర్స్ లక్ష్మీ, పార్వతమ్మ, అర్బన్ హెల్త్ సెంటర్స్ సీఈవో హనుమంతు, నరసిం హులు, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, ఏఎస్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈవ్‌టీజింగ్‌పై అవగాహన



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజలకు షీ టీమ్స్ కార్యకలాపాలపై గద్వాల్ కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్స్ బృందం మాట్లాడుతూ ఎవరైనా పోకిరీలు అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన మాట్లాడిన లేదా వాళ్లతో ఫోటోలు దిగే మోసం చేసిన లేదా ఎప్పుడో దిగిన ఫోటోలను మార్ఫింగ్ చేసి వేరే వ్యక్తులకు షేర్ చేస్తానని బెదిరింపులకు గురిచేసిన , బ్లాక్ మెయిల్ చేసి ఇబ్బందులకు గురి చేసిన వారి వెంటపడిన వేధించిన వెంటనే షీ టీమ్స్ నెంబర్ 8712670312 కి ఫిర్యాదు చేయాలని సూచించారు. మీ పేరు , వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. మైనర్ అమ్మాయిలకు పెళ్లిళ్లు ఎక్కడైనా జరిగినచో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ,డయల్ 100 కి కాల్ చేయాలని మహిళలు, అమ్మాయిల జోలికి వెళ్లి పొరపాటున చిన్న కేసైనా కూడా ప్రభుత్వ ఉద్యోగం రాదని తెలుపనైనది చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినచో చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఈవ్‌టీజింగ్ , మహిళలపై చిన్నారులపై జరుగు నేరాలు, మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, మహిళా రక్షణ, తదితర విషయాలపై అవగాహన కల్పించారు. చిన్నపిల్లలను వెట్టిచాకిరి నుంచి బయటపడేసి వారి బాల్యాన్ని అందమైన జీవితంగా మలచుకోవడానికి బాటలు వేయడమని తెలిపారు. ఎవరైనా బాలల చే పనులు చేయిస్తే బాలకార్మిక చట్టం కింద శిక్షార్హులవుతారని, 18 సంవత్సరాలలోపు బాలబాలికలను పనిలో పెట్టుకోకూడదని, గృహాల నందు పిల్లలను ఇంటి పని చేయడానికి పెట్టుకున్నా వారు కూడా ఈ చట్టం కింద శిక్షార్హులవుతారని, బాలలు ఎవరైన తమ ప్రాంతాల్లో పనిచేస్తున్నట్లు తెలిస్తే 1098 కి సమాచారం అందించాలని కోరారు. ఎలాంటి ఆపద సమయంలో నైనా డయల్100 కు కాల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఆకతాయిలు వలన మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే 8712670312 నంబరుకు ఫోన్ చేసి కానీ, వాట్సాప్ ద్వారా మెసేజ్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదును అందుకున్న వెంటనే షీ టీం పోలీసులు బాధిత మహిళలకు అండగా నిలుస్తారని పేర్కొన్నారు.

దోపిడీ , పీడనలేని సమాజ నిర్మాణమే లక్ష్యం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

దోపిడీ , పీడన లేని సమాజ నిర్మాణమే లక్ష్యం అని, ఈ భూప్రపంచంపై పెట్టుబడి దారీ సమాజం ఉన్నంత కాలం అణగారిన వర్గాల పక్షాన పోరాడుదాం అని సీపీఐ(ఎం) తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. గత రెండు రోజులుగా జరుగుతున్న సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ ఈ భూప్రపంచంపై పెట్టుబడి దారీ వ్యవస్థ తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి పీడిత ప్రజలను దోపిడీ చేస్తూనే ఉంటుందని, అలా దోపిడీకి , పీడనకు అణచివేతకు గురవుతున్న జాతుల సమస్యలపై పోరాడేందుకు ఎర్ర జెండా రూపంలో సీపీఐ(ఎం) అగ్రభాగాన ఉంటుందని అన్నారు. ప్రపంచ వ్యా ప్తంగా పెట్టుబడిదారి సమా జం తిరోగమనంలో ఉందని , పెట్టుబడిదారీ విధానం అమలులో ఉన్న దేశాలలో ఆర్థిక, రాజకీయ, సామాజిక అసమానతలు పెరిగిపోయాయని అన్నారు. ఆయా దేశాలు తీవ్ర ఆర్థిక మాంద్యంతో ఉన్న నేటి దేశాలు సైతం వారు దాస్ క్యాపిటల్‌ని అనుకరిస్తున్నారని అన్నారు. పెట్టుబడుదారి సమాజం అసమానతలు పెంపొందించడమే దాని ప్రధాన ఉద్దేశమన్నారు. సీపీఐ(ఎం)కు ఓట్లు , సీట్లు ప్రధాన అంశాలు కావని, పీడితుల పక్షాన చట్టసభలలో వాణి వినిపించేందుకు ఒక మార్గం మాత్రమే అన్నారు. రాజ్యాంగ బద్ధ పదవులు తమకు కొలమనాలు కాదని, దోపిడీ , పీడన లేని సమాజం అంతిమ లక్ష్యమన్నారు. సైద్ధాంతిక అవగాహనతో శాస్త్రియ సమాజం వైపు అడుగులు వేస్తూ అస్థిత్వ ఉద్యమాలకు దూరంగా అణగారిన జాతులకు అం డగా పోరాటం చేసేది సీపీఐ(ఎం) మాత్రమేనని అ న్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతం ఇంకా మౌలిక వసతులపై హామీల ఇచ్చే దౌర్భాగ్య స్థితిలో ఉండటానికి పాలకుల న యా ఉదారవాద విధానాలే కారణం అన్నారు. దేశ రాజకీ యాలు వ్యక్తుల చేతులలో నుంచి కార్పొరేట్ కంపెనీల చేతులలోకి వెళ్లిందని రాజకీయ కార్పొరే టికరణ జరిగి భారత ప్రజాస్వామ్య వ్యవస్థకే హాని జరిగే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విభజన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాడాలని కోరారు. సంపదను కేంద్రీకృతం చేసి దేశాభివృద్ధిని వెనక్కి నెట్టేస్తున్న మతోన్మాదులకు వ్యతిరేకంగా దేశసమగ్ర అభివృద్ధికి సీపీఐ(ఎం) చేసే పోరాటాలకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఎం.వీ. రమణ , జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి , జిల్లా కమిటీ సభ్యులు జీ.రాజు , పరం జ్యోతి, వీ.వీ నరసింహ , మద్ది లేటి , ఉప్పేర్ నరసింహ , ఏ.నర్మద , ఈదన్న, మండల కార్యదర్శులు బీ.నరసంహ , ఆంజనేయులు , గంగన్న , విజయ్ కుమార్ , ఈశ్వర్ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూడాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ గద్వాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏఈఓల నుంచి అనుమతి పొందిన రైతులకు నిబంధనల ప్రకారం.. ఏ మేరకు విత్తనాలు, ఎరువులు సబ్సిడీకి విక్రయిస్తారని అడిగారు. ప్రైవేటు డీలర్ల వద్ద రైతులు అధిక ధరలకు కొనుగోలు చేసే పరిస్థితి రాకుండా చూడాలన్నారు. గద్వాల పీఏసీఎస్ కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి స్పందిస్తూ తెలంగాణ స్టేట్ సీడ్స్, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్, హాకా ద్వారా కావాల్సిన విత్తనాలు, ఎరువులు తెప్పిస్తున్నట్లు చెప్పారు. మరో 15 రోజుల్లో రైతుల నుంచి ఎక్కువగా ప్యాడి విత్తనాల డిమాండ్ ఉంటుందని ఇందుకు అనుగుణంగా స్టాక్ తెప్పిస్తామని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ గద్వాల పాత బస్టాండ్ లోని ఒక సీడ్స్, పెస్టి సైడ్స్ దుకాణంలో అమ్ముతున్న విత్తనాలు, ఎరువులను తనిఖీ చేశారు. స్టాక్, ఇన్ వాయిస్ రిజిస్టర్లను, రైతులకు ఇచ్చే బిల్లులను, దుకాణం లైసెన్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టాక్ బోర్డులోని వివరాలను దుకాణంలో ఉన్న స్టాక్ తో సరిపోతుందా లేదా తర చూ తనిఖీ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశి ంచారు. రైతులు ఎక్కువగా ఏ రకం విత్తనాలను కొనుగోలు చేస్తారని దుకాణం యజ మానిని అడిగి తెలుసుకున్నారు. వివిధ విత్తన ప్యాకెట్లపై నిబంధనల ప్రకారం అన్ని వివరాలు నమోదు చేశారో, లేదో పరిశీలించారు. నాసిరకం విత్తనాల కారణంగా రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులే కాక డీలర్లపై కూడా ఉందని తెలిపారు.జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సంగీతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఫోక్సో బాధితురాలికి కుట్టు మిషన్ అందజేత

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పోక్సో కేసు బాధితురాలికి కుట్టు మిషన్ నేర్చుకోవడానికి భరోసా తక్షణ సహాయ నిధి క్రింద రూ.10 వెలు అందజేశారు. జిల్లా లో ఫోక్సో, అత్యాచార బాధితులకు వైద్య , న్యాయ , సైకలాజికల్ సపోర్ట్ వంటి సేవలు ఒకే గొడుగు కింద అందిస్తున్న పోలీస్ శాఖ లోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నడుపబడుతున్న భరోసా కేంద్రం బాధితులు ఆర్థికంగా ఎదిగేందుకు సహాయ,సహకారాలు అంది స్తుందని ఎస్పీ రితిరాజ్ తెలిపారు. ఫోక్సో, అత్యా చార కేసులలో ఉన్న ఎంతో మంది బాధితులకు అన్ని రకాలుగా భరోసా కేంద్రం అండగా నిలు స్తోందనీ అలాగే భరోసా సిబ్బంది బాధితుల యొక్క నివాస ప్రాంతాలను సందర్శించి, సాంఘిక, ఆర్థి కంగా వెనుకబడిన కుటుంబాలకు భరోసా బాధిత సహాయ నిధి కింద రూ.5 వేల రూ.10 వేల వరకు తక్షణ పరిహారం ఇవ్వడం జరుగుతుందని, అందులో భాగంగా ఒక గ్రామానికి చెందిన ఒక ఫోక్సో కేసులో ఉన్న బాధితురాలి ఆర్థిక పరిస్థితి ని దృష్టి లో పెట్టు కొని తక్షణ సహాయ నిధి కింద కుట్టు మిషన్ నేర్చు కోవడానికి రూ.10 వేలు శుక్రవారం భరోసా సిబ్బం ది ఇవ్వడం జరిగిందనీ తెలిపారు. బాధిత మహిళలు భరోసా కేంద్రం కల్పిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని స్వతహాగా తమ కాళ్లపై తాము ఆర్థికంగా నిలబడగలిగి మహిళ సాధికా రతలో భాగం కావాలని సూచించారు.

చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



నారాయణపేట : కిడ్నీ సంబంధిత వ్యాధితో పాటు, రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న నారాయణపేట నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన వారిని హైదరాబాద్‌లో వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారిని శుక్ర వారం నారాయణపేట శాసనసభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి పరామర్శించారు. నారాయణపేట మండలం పేరపళ్ల గ్రామానికి చెందిన అరుణ్ గత కొ న్ని నెలలుగా కిడ్నీ సంబధిత వ్యాధి తో బాధ పడుతూ చికిత్స పొందుతుండగా,మాడవత్ అర్జున్ రోడ్డు ప్రమాదానికి గురై ఇద్దరు హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఎమ్మెల్యే పరామర్శించారు. రోడ్డు ప్రమాదం లో గాయపడి హైదరాబాద్ లోని వెల్‌నెస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న దామరగిద్ద మండల కేంద్రానికి చెందిన సుజాత మరియు చిన్నారి దీపాలను ఎమ్మెల్యే హాస్పిటల్ కు వెళ్ళి పరామర్శించారు. యోగక్షేమాలను కుటుంబ సభ్యుల ద్వారా ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. వారికి అందు తున్న వైద్యం పై ఆస్పత్రిలోని డాక్టర్లని అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మక్తల్ ఎస్ఐ-2 ఆచారి



మక్తల్ : దొంగతనాల పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని ఎక్తల్ ఎస్ఐ-2 ఆచారి సూచి ంచారు. శుక్రవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. మక్తల్ మండలంలోని కాట్రేవుపల్లి గ్రామంలో పోలీస్ కళాబృందం వారు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివా హాలు, షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సీసీ కెమెరాలు, దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు గ్రామాలలో కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపించిన, ఎవరిపైనా అనుమానం ఉన్న వారి నుంచి అప్రమత్తంగా ఉండాలని, దొంగతనాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచి ంచారు. మత్తు పదార్థాలైన డ్రగ్స్ గంజాయి, గుట్కా, మద్యం తదితర వాటికి దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలు సేవించడం వల్ల అనారోగ్య పాలవుతారని, ఆర్థికంగా కుటుంబాలు దెబ్బతిం టాయని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం అవుతాయని, ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని . సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా జాగ్రత్త పడాలన్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. దొంగతనాల నిర్మూలనకు గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో దొంగతనాలు చేయడానికి భయపడతారని, అలాగే గ్రామాలలో అసంఘటిత కార్యకలాపాలు నివారించడానికి అవకాశం ఉంటుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, గ్రామ పెద్దలు, పోలీసు సిబంది, కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రుక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఆశా వర్కర్లకు.. పరీక్ష నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

- ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లాలోని ఆశా వర్కర్లకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించాలనుకుంటున్న పరీక్షను ఉపసంహరించుకొని గత సమ్మె కాల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డిమాండ్ చేశారు. శుక్రవారం డీఎంహెచ్ఓ డాక్టర్ శశికళ, ఏవో భద్ర ప్రసాద్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆశా వర్కర్లకు పరీక్ష నిర్వహిస్తామని చెప్పడం జరిగిందని , గతం లో సమ్మె చేసిన సందర్భంగా ప్రభుత్వం ఆశా వర్కర్ల యూనియన్‌తో చర్చ లు జరిపి రాతపూర్వక ఒప్పందం చేసుకుందని, జీతాలు పెంచుతామని, ప్రతి నెల రెండవ తేదీల్లో వేతనాలు చెల్లిస్తామని, కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని, స్కీమ్ డబ్బులు ఆశా కార్యకర్తలతో తెప్పించరదాని, 6నెలలు ఏరియర్స్ ఇవ్వాలన్నారు. పెన్షన్, ప్రమాద, ఆరోగ్య బీమా కల్పంచాలని కోరారు. రెస్ట్ రుంలు ఏర్పాటు చేయాలనీ కోరారు.కార్యక్ర మంలో సు నీత, పద్మ కాంతమ్మ, జయలక్ష్మి, కేబీ సునీత, పాగుంట, సునంద పాల్గొన్నారు.

సహకార సంఘాలకు ఎన్నికలు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలోని మత్స్యకారుల, గొర్రెల పెంపకం దారుల, కల్లుగీత కార్మికుల సహకార సంఘముల పదవీకాలం ముగిసిన వెంటనే ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సహకార అధికారి ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. అడిషనల్ రిజిస్టర్/రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ, తెలంగాణ హైదరాబాద్ గారి సూచనల ప్రకారం జోగులాంబ గద్వాల జిల్లా లోని రెండు మత్స్య సహకార సంఘాలు, రెండు గృహ నిర్మాణ సహకార సంఘాలు మరియు ఒక గొర్రెల పెంపకం సహకార సంఘాలకు జూన్ 6వ తేదీ నుండి 28వ తేదీల మధ్యలో ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు, పదవి కాలం ముగిసిన వెంటనే ఎన్నికలను నిర్వహించుటకు గాను సంబంధిత శాఖ / జిల్లా సహకార అధికారి ద్వారా రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ, తెలంగాణ, హైదరాబాద్ గారికి ప్రతిపాదనలు పంపవలసిందిగా తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

- పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.జనార్దన్ రెడ్డి

నవ తెలంగాణ - నారాయణపేట

సమాజంలో మార్పు తీసుకొని రావడంలో ఉపాధ్యాయుల పాత్ర ఉన్నతమైనది అని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.జనార్దన్ రెడ్డి అన్నారు. జీవితంలో ఎందరో ఎన్నో పదవులు అనుభవించడానికి పునాది ఉపాధ్యాయులే అని అన్నారు. శుక్రవారం భైరంకొండ ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య ఉద్యోగ విరమణ పొందారు. వేసవి సెలవులు కావడం వల్ల పీఆర్‌టీయూ నారాయణ పేట ఉపాధ్యాయులు కృష్ణయ్య ఉపాధ్యాయుని ఇంటికి వెళ్లి దంపతులను పూలమాల, శాలువాతో సన్మానించారు. ఉపాధ్యాయ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. శేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంతో గడపాలని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని అన్నారు. ఈ కార్యక్రమం లో డీఎస్ఓ భానుప్రకాష్, పీఆర్టీయూ నాయకులు శ్రీనివాస్, సత్యానారాయణ, నరేష్, అరవింద్, మహేష్, శేషప్ప, వెంకటేష్, గోపాల కృష్ణ, సుదర్శన్, అశోక్, శశిధర రెడ్డి, హిమనుషు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా షా అలీ పైల్వాన్ ఉర్సు

తెలంగాణ - అలంపూర్

అలంపూర్ పట్టణ కేంద్రంలో ఘనంగా హజ్రత్ సయ్యద్ షా అలీ బాదేషా అబ్బాస్ హుస్సైని అల్ మారుప్ షా అలీ పైల్వాన్ దర్గా 773 వ ఉర్సు శుక్రవారం ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో భాగంగా గుల్బర్గా నుంచి వచ్చిన గంధంను అధికారికంగా శారదా స్కూల్ నుంచి ఊరేగింపుగా తీసుకువచ్చి పెద్ద దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్న కిస్తీలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో దర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు, దర్గా నిర్వాహకులు, ముస్లిం మత పెద్దలు, ఆయా గ్రామాల ప్రజలు మతాలకతీతంగా పాల్గొన్నారు.

